Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

వీరేశలింగము, దివిపాల

ట్రోజన్ యుద్ధము

Cocanada, 1924

Record no. 762

Vīrēśaliṅgamu, Divipāla

Ṭrōjan yuddamu

Cocanada, 1924

Record no. 762

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

వీరేశలింగము, దివిపాల.
ట్రోజన్ యుద్ధము / దివిపాల వీరేశలింగముచే రచియింపబడినది.- 1.
కూర్పు.- Cocanada : K. Subbarayudu Brothers, 1924.
57 p. ;$c18 cm.
Record no. 762

Vīrēśaliṅgamu, Divipāla.
Ṭrōjan yuddamu / Divipāla Vīrēśaliṅgamucē raciyimpabaḍinadi.-
1. kūrpu.- Cocanada : K. Subbarayudu brothers, 1924.
57 p. ;$c18 cm.
Record no. 762

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB Date filming began:

ట్రోజన్ యుద్ధము

Sl no 367

Acc no 9383 762

775

THE TROJAN WAR

(IN TELUGU)

29 SEP 1924

DIVIPALA VEERESALINGAM

ట్రోజన్ యుద్ధము

1775

దివిపాల వీరేశలింగముగారిచే

రచియింపఁబడినది.

29 SEP 19

మొదటికూర్పు 500.

1924

[గ్రంథస్వామ్యసంకలితము.] [వెల రు 0—8—0

For Copies apply to:—
Cocanada Book-Stall,
Cocanada.

Printed by
K. Subbarayudu Bros.,
at Scape & Co., Cocanada.
1924

ట్రోజన్ యుద్ధము

I

మున్నొకకాలంబున "నిరియస్" అనఁబడు సముద్రపు రాజొకండు తనయేఁబదిమందికొమరితలతో సముద్రములో నెక్కడనో కలకలలాడుచుఁ గనుపండువారించు చక్కనియుద్యానవనంబందు జీవనంబు గడపుచుండెను. వానిపుత్రికారత్నంబులు "నిరెన్సు" అనఁబడుదురు. తుఫానులవలననైననేమి, మఱియేకారణములచేతనైననేమి యేయోడయైననాపదలోనున్న నాదేవతాకన్యలు నావికులపై జాలిఁబొంది గ్రక్కున వారింగాపాడుచుండిరి. అట్టినవనీతహృదయుల కనన్యసామాన్యరూపవిలాసంబులు వన్నెఁదెచ్చె. వీరిలో "తేటు" సనునామె యగ్రగణ్యురాలు "ఒలింపస్" పర్వతముపై వసించునిలింపులుకూడ నామెం గడుఁ బ్రేమింతురు

ఈసమయంబుననే సురలకుప్రాపుండును, పురుషరత్నంబును తిస్సాలిదేశపుయువరాజునైన "పిలియస్" మానవకోటిలో ఖ్యాతివహించుటంజేసి, దేవతలు దేవతాకన్యయైన తేటుసును మనుష్యమాత్రుండైన పిలియసుకిచ్చి "పిలియాన్" కొండపై పాణిగ్రహణమహోత్సవంబుఁగావించిరి.

ఆ పెండ్లికిఁ గలహదేవతయైన "ఇరిసు" తప్పఁ దక్కిన జేజేలందఱుఁ బిలువఁబడిరి. తనపైఁ గసువహించి తప్పట్టి యపనిందకుఁ బాలుచేసిన మాట మనస్సును బీడింప "ఇరిస్" పగఁదీర్పఁ గొనవేచియుండెను. అందుచే వైవాహికోత్సవంబున్నతంబుగ జరుగు సమయమున నామె కాంచనఫలంబొండుఁ దెచ్చి వారిమధ్య "సౌందర్యరాశి" కని విసరెను. వెంటనే "హీరా" "ఎతీని" (మినర్వా) "ఎఫ్రొడైటు" అనువారు మువ్వురుఁ జాలనందకత్తె లగుటచే ఫలగ్రహణాసక్తిం జేసి సౌందర్యాధిక్యమునకై తమలోఁ దాము వివాదపడుచుండిరి.

హీరా వేల్పుఱేఁడైన "జియస్" భార్య. ఆమె చాలమహిమగలరాణి. ఆమెం గాంచువారలకెల్ల భక్తితోఁ గూడినభయముద్భవించును. ఎతీని సౌందర్యము వర్ణనాతీతము. ఆమె నెమ్మోము శూరురాలని తెలియఁజేయు. ఆమె నేత్రమ్ములు ధైర్యమును, జ్ఞానమును వెల్లడిఁజేయును. మనోహరత్వము మూర్తీభవించెనో యన "ఎఫ్రొడైటు" చూపట్టును. ఆమెం జూచినంత మానవుఁడు మంత్రంబుచే నిలిచిపోవుభాతి స్తంభించిపోవును. ఇంతలో నెల్లర వశ్యముఁ జేసికొనఁజాలు నామె సౌందర్యమెంత చూచినను తనివితీరదు. అట్టివారగుటచేఁ గయ్యంబున నెవ్వరుం దీసిపోనెల్లక తుట్టతుదకు తమతగవు మానవుం డెవ్వఁడైనఁ దీర్పవలయునని నిశ్చయించుకొనిరి.

ఆ కాలంబున నేశియాఖండంబున ట్రోయిదేశపురాజగు "ప్రియాము,, రెండవసుతుండు "పేరిస్,, తనసీమకు సమీపంబుననున్న "వెడా" కొండలకడఁ దండ్రి పంపున గొఱ్ఱెలకాపరియై యున్నవాఁడు. తమలో నందకత్తె యెవతెయో తెలుపుట కా దేవతాకన్యలు పేరిసుకన్న వేఱొండునరుండు తగండని యెంచి, యొక్కనాఁడు వెడాపర్వతప్రాంతగహనభూములం గ్రుమ్మరుచు నొక్క విశాలవృక్షచ్ఛాయఁ బిల్లనగ్రోవినూదుచుఁ గూర్చుండియున్న యా రాకొమరునికడ కాకస్మికంబుగా మువ్వురేతెంచి తమలావణ్యంబులచే వాని నేత్రమ్ములు మిరుమిట్లుగొల్పిరి. అంతనక్కాంతలు తమరాకకుం గల కారణంబు వక్కాణించి వానికరంబున ఫలంబిడి "మాలో నీ కెవ్వరు సుందరియని తోఁచునో యామె కిమ్మనిరి.

అపుడు హీరా కొంచెము ముందటికి వచ్చి "రాజా! సత్యవంతుండవనియు యోగ్యతాయోగ్యతలఁ బరిశీలించువాఁడవనియు మనంబున మంచిదని తోఁచిన కార్యంబుఁ జేయ వెనుదీయని ధీరుండవనియుఁ బరులు వేనోళ్ళఁ గొనియాడఁ గావిని నా డెందంబు కరంబానందంబొందుచుండెడిని. ఇప్పట్ల నీవు కడుజాగరూకతతో మెలంగవలయు. ఆపండు నాకర్పించితి వేని నిన్ను రాజాధిరాజుం జేసెదను. యోజింపుము. లోకంబులో నందఱికన్న గొప్పరాజపదవి ననుభవింపఁగోరితి వేని నానారాష్ట్రజనబృందంబులు కేలుమోడ్చి వినయవినమితగాత్రులై నీకొల్వు

నీయునాసింపఁగోరితివేని భూచక్రంబెల్ల నేకచ్ఛత్రంబుగ నేలఁ గరంబుత్సాహివైయుంటివేని నాచెప్పినచొప్పున నెఱవేర్పు,, మనెను. తదుపరి ఎతేని "పుడమిపైఁబుట్టిరాజపదవి ననుభవించుట గొప్పయని తలంపరాదు. విడిముడి చేఁజిక్కినంతమాత్రమ్మునవే మేధాసంపత్తిరాణింపఁబోదు. ప్రతిమానవుండును బుద్ధికుశలతకై విచారించుకొనవలయునేగాని తక్కుఁగలవానికై కల్లనైనఁ దలపోయరాదు. ఫలంబు నాకిమ్ము ఇదివఱకు మన్నవారికన్న నిపుడున్నవారికన్న నిక మునుఁబోవువారికన్న నీకెక్కుడు బుద్ధిబలంబర్పింతును. దానంజేసి యే మానవులైనను దూరాగమన ప్రయాసమునకోర్చియైన వచ్చి నీయభిప్రాయంబుఁ బుచ్చుకొనిపోయెదరు. ఎట్టిశాత్రవునైన నవలీలనోడింపఁగల సామర్థ్యము నీయందయుండు. ఇఁకరాజ్యమున్ననో యిదివఱకున్నదిచాలదా? రాజ్యతృష్ణ రాజ్యనాశనమునకును రాజమరణంబునకును బెక్కుశత్రువులఁగల్గి యుండుటకును హేతువనివేఱనుడువనేల ? ఇఁక నేఁజెప్పనక్కఱలేదు. యోజింపు,, మనియూరకుండెను. పిమ్మట ఎఫ్రొడైటు "రాజతనయా! సౌఖ్యంబులందెల్ల నెద్దిసౌఖ్యంబో యద్ది యెల్లరకుఁ దెల్లంబు. భూలోకమునందెల్ల మిగులసుందరియగు నొక్కమందయానపొందుఁగూడి యొక్కనిమిషమాత్రమున్నను నైననేమి? వానిదేజన్మము. వానిదేలోకము వానిదేసుఖము. ఫలంబు నాకొసంగుము. ఆపై భువనమోహినింబడయుము. అది నాకొసంగుచో వి

ద్యుల్లతవలెమెఱయుమెఱుంగుబోఁడిని నీవంతుచేయనేనిదేమాటనిచ్చితి. ఆలోచించుకొ"మ్మనినుడివెను. వాఁడుకొంచెముపరిశీలించిచూచిన నదియే లాభకరంబనియో సౌఖ్యహేతువనియో యేకారణంబుచేతనో పండు ఎఫ్రొడైటునకిచ్చెను. వెంటనేమిగిలిన దేవతలకిద్దఱకు పేరిస్‌పైఁ గోపమువచ్చి వెడలిపోయిరి.

ఇదిజరగినకొంతకాలమునకు మానవులెల్ల "స్పార్టా,, రాజుకొమరితయైన హెలెనను జగన్మోహినిరూపంబుఁగూర్చి పరిపరివిధంబులఁ బొగడుచుండిరి. "టిండారసు పేరుకొఱకామెకుఁ దండ్రిగాని యామెనిజజనకుఁడు వేల్పుఱేఁడైన "జియస్" "జియస్" వలనను 'టిండారసు" వలనను నామెకు "పోలక్సు, కేస్టారులనుసోదరులు పుట్టిరి. పుష్పము తన సువాసనలు దెసలకుఁబ్రసరింపఁజేయుకైవడి నాపుష్పాంగి తనలావణ్యంబు దేశదేశంబులవ్యాపింపఁజేయుటచేఁబ్రతిరాజును హెలెనును బెండ్లియాడఁగోరియుండెను.

గ్రీసుదేశంబునందున్న మన్నుఱేఁడులందఱు టిండారసు కడకు విచ్చేసిరి. కాని వారిరాక వానికి విచారహేతువయ్యెను. ఎవ్వనికో యొక్కనికిచ్చి పెండ్లిఁగావింతమన్న మిగిలినరాజులెల్లఁ బెండ్లికుమారునిపైఁ బడి వానిఁదెగటార్తురోయని యుల్లంబుఁ బెల్లుగఁదల్లడిల్లెను "భార్యారూపవతీ శత్రుః,, అనువాక్యమిందుఁ దప్పక నిక్కంబయ్యెడుననిశోఁచెడిని. సంతానముచింతాహేతువెగాని యొక్కింతయు సంతోషదాయకంబు కాదు

గదా! అందులో నింతులఁబడసిన వలంతితెనికైన వంతతప్పదు. ఎవ్వనినో యొక్కని నల్లునిగాఁ జేకొనక తప్పదు. పిమ్మట తక్కుఁగల నృపాలపుంగవులు వానియుసురులాసగొనుట తప్పదు—హా! హా!" యనితద్దయుఁ జింతాక్రాంత స్వాంతుఁడై యుండెను.

ఇతాకా దేశాధిపతియైన "యులిసిసు" (ఒడీసియస్) కూడ హెలెనును బెండ్లియాడవచ్చుచు మార్గంబున స్పార్టాలో గౌరవకులంబునఁ బుట్టి పేరుగాంచిన "ఇకేరియు" సనునొక ధనికుని తనయ "పెనిలోపు" వానిహృదయారవిందం బాకర్షింప నామెను సతిఁ జేసికొననిచ్ఛవొడమి హెలెనుపై వలపువిడిచి టిండారసునదృష్టవశంబున నిటకేతెంచెను. "ఇకేరియసు" పెనిలోపును నాకిచ్చునట్లు నీవుసమ్మతింపఁ జేసినచో నీయీయాపద నుండి తొలంగునుపాయంబు విశదపఱతు నని యులిసిసు వానితోఁ జెప్ప నాతఁడందులకు సమ్మతించెను. ఇతాకానృపాలుం డుపాయంబుఁ దెల్పి తనబుద్ధికుశలతఁ బ్రకాశింపఁ జేసెను. వెంటనే టిండారసు రాజులఁ దిలకించి యిట్లనియెను "రాజవరులారా! మీలో నొక్కని నేనల్లునిగాఁ దీసికొనఁ బోవుచుంటిని; గానఁ దక్కినవారందఱు నాకూఁతుమూలంబున వానికెట్టికీడుమూడినను సాయమై పగతునితోఁ బోరాడ మాటపట్టీయవలయు" నావిని ప్రతివారును "ఒకవేళ నన్నేయల్లునిగాఁ జేసికొన్న వీరందఱు నాకెట్టియిక్కట్టు వాటిల్లిన సాయమాదు" రని తలంచి "వల్లె"యు

రిరి. యశోవంతుఁడును ధీమంతుఁడును ధీరుఁడునైన మెనిలాసు వానియల్లుఁడై టిండారసుమరణానంతరమున స్పార్టాదేశాధిపతియయ్యెను.

మెనిలాసు జగన్మోహినియైన భార్యతోఁ గొంతకాలము సుఖంబుండె. అట ఎప్రొడైటు చాలకాలముక్రింద వెడా పర్వతముకడ పేరిసునకుఁ జేసిన వాగ్దానము నెఱవేర్చుకొననెంచి వానికడ కేగి యిట్లనియెను. "గ్రీసుదేశంబున కొకయోడపైఁ బొమ్ము. అందు మెనిలాసంతఃపురంబున భువనమోహిని యొక్కతె గలదు. నేనామెను బతినివీడి నీతో వచ్చునట్లు ప్రోత్సాహపెట్టెదను. వెంటనే యాకొమ్మను ట్రోయికిఁ దోడ్కొనిరమ్ము. పొమ్ము."—ఇందులకై యతండు తండ్రిచెంత కేగి 'జనకా! దేశంబులం జూడఁ గుతూహలినై యుంటి. అదియుఁగాక నానాదేశనివాసులచర్యలఁ గనిపెట్టి యుందును గలనీతిమంతులతోఁ బండితోత్తములతో ధనికులతో రాజులతోఁ బరిచయంబుఁ గావించివచ్చుట శ్రేయంబయని మీకుఁ దెల్లంబె గదా! మనదేశస్థితియు వారిదేశస్థితియుఁ గనిపెట్టి వారివారి రాజ్యపరిపాలనంబులం గలమంచిచెడ్డల నవలోకించి వచ్చుట మనకెంతయు లాభకరంబని నేవేఱె చెప్పవలయునే! కావున గ్రీసునకుఁ బోవ నాతలంపు. ఒక్క పెద్దనావనిచ్చి నాకోర్కె నెఱవేర్పఁ బ్రార్థింతు" నన "తనయా! దీనికై యింతయుపన్యాసమేల! నీయిష్టము వచ్చినట్లుగావింపుము" అని ప్రియా మనెను. ఇట్లెల్లువీడి స్పా

ర్టాఁబ్రవేశించిన నాతని మెనిలాసు దయాపూర్వకంబుగ సత్కరించి యతిథిం జేసికొనెను.

రాజులిద్దఱును భుజించునప్పుడు సంభాషించునప్పుడు హెలెనతిథిం జూచుచుండెను. చూచునపుడామె ఎఫ్రొడైటు మాయలకుఁ జిక్కి తననాథునికన్న నన్నివిధంబుల నీతఁడె యెక్కువవాఁడన్న వెఱ్ఱినమ్మకమునకులోనై వానిపైఁ గన్నువైచి నానాఁటికి వానిం గన్నులపండువుగాఁ దిలకింప మొదలుపెట్టెను. రాను రాను జిఱునవ్వులంకురించెను. చిఱునవ్వులెల్ల సంజ్ఞలకడకుఁ దెచ్చెను. సంజ్ఞలెల్ల రహస్యసంభాషణములకు లోఁజేసెను. తుదకామె మగని బిడ్డను విడిచి వానితో భాగ్యమంతయు వెంటఁ బెట్టుకొని లేచిపోఁ గృతనిశ్చయురాలయ్యెను. ఒక్కనాఁడు మృగయావిహారార్థమై మెనిలాసు బయలువెడలిన హెలెను పేరిసుతో బయలువెడలెను.

ఇంక మగని చింతఁ జెప్పనలవిగాదు. వాని సోదరుఁడు "మెసీనియా" రాజైన "ఎగమమ్నాను" తనయన్నకు వచ్చిన యాపద విన్నవెంటనే వానినూఱడించుటకై వచ్చెను. వచ్చి పేరిసుపై దండు వెడలించి వదినెనుఁ దోడ్కొని వత్తునని చెప్పి తగుయత్నంబున నుండెను.

II

ఏపరాక్రమశీలురు మున్నత్యుత్సాహులై హెలెనును సతిగాఁ బడయఁ జూచిరో యేమహానీయులు పిమ్మటఁ దమవాగ్దాన

ములమీఱక నెమ్మదిగఁ దమతమరాజ్యమ్ములకుం బోయిరో యట్టిధరణీశ్వరులకడకు ఎగమమ్నాను వెడలి వారితోఁ దనయన్నకు వచ్చిన విపత్తుఁ దెలుప వారామె వివాహకాలంబునఁ దండ్రికిచ్చినమాటదలంచి గౌరవంబుతో మిత్రునికైవడి నాదరించిన వానికి మిత్రద్రోహముఁ జేసినందులకు మనస్సు పరిపరివిధంబులఁ గలఁతఁ జెంది యీయా రాజనక యించుమించుగా నందఱునుదమతమ సైనికనికాయంబులకుఁ దోడు నావికాదళంబుఁ దోడ్కొని శీఘ్రంబుననే ఆలిసుపురికడఁ జేరుటచే గ్రీకున కొకవిధమైన కళయును పౌరులకొకవిధమైన యుత్సాహమునిచ్చెను.

శూరశిఖామణులు పెక్కండ్రు వచ్చిరి; కాని యులిసిసు ఎకిలీసు నను వారిరువురును మాత్ర మందు రాక నిలిచిరి.

రణరంగమన్న భీతిచే గడగడలాడు భీరువుగాక యున్నను ఘోరకలహమునందెన్నఁటికైన దీసిపోయెడి చేయిగాక యున్నను దనయాలిపైఁ గల్గు వలపుచేతను, ఒక్క వత్సరంబునకు ముందు టెలిమేకసను బుడతఁడొక్కండు జన్మించియుండుటచేతను వారల వీడ మనసురాక యులిసిసాఁగిపోయెను. మేధాసంపత్తిచే రాణించెడి యులిసిసు లేకున్న గొప్పయుక్కట్టుకైవడిఁ దలంచి వాని నేరితినైన నాజికిఁ దోడ్కొని రావలయునని నొక్కి నొక్కి చెప్పి ఎగమమ్నాను మెనిలాసు పాలమిరెసుల నితాకాకుఁ బంపెను. వారట్లా ద్వీపంబుఁ జేరుచో నులిసిసు తన్ననికై దోడ్కొనిపోవచ్చిరని

యోజించి కలనునకుఁ బోకుండఁ దప్పించుకొన నొక యుపాయంబుఁ బన్నెను. అంతఁ జేరువపొలంబునకుం బోయి నాగటికొక యెద్దును నొక్క గాడిదనుగట్టి యిటునటు జిత్తమువచ్చినట్లు దున్నుచుఁ బిచ్చి కేకలు వేయుచు వెఱ్ఱిచూపులఁ జూచుచు, పిచ్చినటించుచు నాగటిచాలులో ధాన్యపువిత్తులఁ జల్లుటకుమారుగ నుప్పుఁ జల్లుచుండెను. అతఁడెత్తిన యెత్తు మెనిలాసుకుఁ బుట్టఁబెట్టెనుగాని పాలమిరెసది నమ్మక నిజముఁ గనిపెట్టెను. అందుచే వెంటనే సమీపమున దాసిచేతిలోనున్న తెలిమేకసుఁ దీసికొని వానినాగటికెదురుగఁ బెట్టెను. పిచ్చియున్నచో బొట్టెను లక్ష్యము సేయక వానిమీఁదనుండియే నాగటినిఁ బోనిచ్చునుగాని నిజముగాఁ బిచ్చిలేకపోవుటచేత యులిసిసు బిడ్డనెత్తుకొని ముద్దాడఁదొడంగెను. ఇట్లు యులిసిసు చిక్కుపడెను. అందుచే విధిలేక యాతఁడు దారపుత్రులవీడి పండ్రెండోడలతోఁ దనసైన్యమును వెంటఁబెట్టుకొని వారితోనేగెను.

ఎకిలీసు, పిలియసునకును, తేటుసునకును బుట్టిన శూరుఁడు. వానిజీవనము కీర్తిలేనిచిరకాలమో, కీర్తిగలిగినస్వల్పకాలమో యైయుండునని విధిచేవిధింపఁబడ మానవులచేఁ బూజ్యతఁగాంచు శూరునిమాతయై యుంటకే వానితల్లి కోరెను; కాని యేరీతినైన వానిజిరకాలజీవితునిఁగఁ జేయ జననివాంఛ. అందుచే గ్రీసు దేశస్థులు ట్రోయిపైకి యుద్ధమునకుఁ బోవుచుండిరన్నవార్త వీనులసోకినంతనే యామె వాని నొకద్వీపంబున

కుఁ దీసికొనిపోయి దాఁచెను. లేకున్న నీవార్తయేవినెనేని యతఁడుత్సాహియై వారివెంబడింపక తప్పఁడు.

కాల్కాసనుగురువు తాము ఎకిలీసును వెంటఁబెట్టుకొనని యెడల జయంబందు భాగ్యంబు శూన్యంబని సోక్కవక్కాణించుటచే వానిం దీసికొనిరా ఎగమెమ్నాను, యులిసిసును మఱికొందఱు వీరులను నియమించెను. అతఁడెచ్చోటనుండెనో కనుఁగొన వారు చాలశ్రమపడిరి. పిమ్మటఁ బెక్కు పుత్రికలఁ గాంచిన "స్కైరోసు" ద్వీపాధిపతియైన "లికొమిడీసు" ఇంట నాఁడువేషంబున నున్నట్లువినిరి. అంతవారందఱును నచ్చోటికేగి తాము బేహారులమనియుఁ దమకడఁ బడఁతుకలకు మేలైనవస్తులున్నవనియుఁ జెప్పి యంతఃపురంబుం బ్రవేశించి యారాజకన్యలయెదుటఁ దమకడనున్న బట్టలఁ జూపించి వెలఁజెప్పుచుండిరి. యులిసిసొక బల్లెంబును, డాలునుదెచ్చి యొకమూల నుంచెను. ఇంతలో బయటనుండి యెవ్వరో శత్రువు లాగ్రహంబు ముట్టడించునట్లు భేరీనినాదము వీనులసోకెను. పొలతులందఱు భీతిచేఁ గెవ్వుననార్చిరి. చేయుటకేమియుఁదోపక తడఁబడుచున్న కాళ్లతో నాయబలలు లోనికేగిరి; కాని ప్రచ్ఛన్నవేషముతోనున్న ఎకిలీసు మూలనున్న బల్లెము, డాలు చేఁబట్టి సమరంబునకు సిద్ధమయ్యెను. అనేలఁతలలో నెవ్వరు ఎకిలీసో కనుఁగొనుటకై యులిసిసుపన్నిన మాయయాట నాతఁడువాని బట్టుకొని "ఎకిలీస్! మేమువర్తకులముగాము. నీవు స్త్రీవికా

వు. ఆపైవారును బగతురుకారు. ట్రోయిపై యుద్ధంబునకుం బోవుచున్న వీరులము. నిన్నుం దోడ్కొని రా ఎగమెమ్నాను పంప మేమువచ్చితిమి. కావున మాకుందోడై రణరంగమునం దునీబలపరాక్రమంబులంజూపింపవలయు. రమ్ము”అని చెప్పెను. ఎకిలీసు మనఃప్రీతితోం బోవనంగీకరించి తండ్రికడకేగి తగుబలంబుం దోడ్కొని జనకునిచే గ్రీకుశూరులలో నద్వితీయుండనిపేరువడయు నాజ్ఞంబొంది వారలంగలసికొనెను.

అనిలో సైనికనికాయంబెల్ల హతంబౌనన్న తలంపున గ్రీకులు తమకు హెలెనునిచ్చివేసినం గయ్యంబుమాని నెయ్యంబు సంభవించునని యెంచి పగతురకుం దమసదుద్దేశము వెల్లడిచేయుటకై యాలింగోల్పడిన మెనిలాసును, బుద్ధిబలంబుచే నొప్పు యులిసిసునుబంపంగా వారు ట్రోయింబ్రవేశించి తమ రాకకుంగల కతంబు వాక్రువ్వ బెక్కండ్రందులకు సంతసించి సంధియేయుత్తమంబని యెంచిరి. పేరిసుప్రియాములు మాత్ర మట్టి యత్యధికలావణ్యంబుచేనొప్పుచున్న హెలెనును విడుచుటకుంగాని యామె తెచ్చిన భాగ్యంబర్పించుటకుంగాని యిష్టపడక పెనుకువకె సిద్ధముగ నుంటిమనిరి. గ్రీకులచటనుండంగా ఆంటినోరను రాకొమరుండొకండు వారినిమర్యాదచేసి తనయింటికిందీసికొనిపోయెను. జనులకు గ్రీకులపైం గోపమువచ్చి వారిపైంజెలరేగిరి. ఆంటినోరుసాయమే లేకయున్న వారిని ట్రోయిజనులు నాండు హింసించియుండవలసినదే.

అట ఆలిసుకడ యుద్ధమునకంతయు సిద్ధమయ్యెను. ఆ తావునుండి ట్రోయిపోవుటయే యాలస్యము; కాని వారుపోందలంచిన తావునకు నెదురుగాం బెనుగాలివీచుటచే వారచ్చటనే చాలకాలముండక తీరదాయె. అప్పుడు వారు తమమతగురువైన కాలికాసునడుగంగా నతండు “ఆర్టిమిస్ చేతం బ్రేమింపంబడుమృగంబును ఎగమెమ్నానింతకుమున్ను చంపెనని దేవతలకుం గోపముగనున్నది. వారిశాంతపఱచుటకై వానితనయయైన ఎపిజీయాను బలినీయవలయు”నని చెప్పెను. ముద్దుల కొమరిక నట్లు వారిపాలంబెట్ట మనసురాక యాతండుచాలంజింతించెను. ఎంతచింతించిన నేమిలాభము, ఆతండాపనికొప్పుకొనండయ్యె. పెనుగాలి యట్టులే వీచుచుండె. ప్రతివీరునకు నొకవిధమైన యాందోళన మతిశయిల్లె. ఎట్టకేలకు గ్రీకులందఱుపరిపరివిధమ్ములం జెప్పి వానిని సమ్మతింపం జేసిరి. ఎట్లో తండ్రియొప్పినం గడుపారంగన్నతల్లిక్లీటమినిస్ట్రా”యొప్పునా? ఆమె నేరీతినైన మాయంజేసితనయం దోడ్కొని రావలయుంగానం దనకూంతును ఎకిలీసునకిచ్చి ప్రధానముం జేయువలెనన్నతలంపు గలదని వర్తమానమునంప నామె యట్టియల్లుండు లభించినందులకై యమందానందమొందుచుం దనయతో నాలిస్ కడకు వచ్చెను. వచ్చిన తదుపరి నిజము తెలిసి యామెభర్తపైం గోపించి “ఇట్టికొఱగాని పనికెట్లుసమ్మతించితి”వని చాలదూఱనాడెను. కూంతురన్ననో జీవింపవలయునని యేయున్న నప్పటిస్థితినిబట్టి త

మదేశస్థులకు గెల్పుగల్గవలెనన్న యుల్లాసంబుతోఁ దానందు నురులఁ గోల్పోవసిద్ధమయ్యెను. గురువు కత్తితో నామెం బొడిచిన తత్క్షణంబ యొకనల్లని జీమూతం బభ్రభాగంబుం బ్రచ్ఛన్నంబు చేసి క్రిందికిదిగి తదుపరి పైకిం బోయెను. పిమ్మట నిక్కన్యను బొడిచినచోట నొక లేడియుండెను. ఆ దేవతయభిప్రాయము గుఱుతెఱింగి యాహారిణమును బలియిచ్చెను. అంత హఠాత్తుగా వాయువు వారలకు సమ్మతిగ వీవఁదొడఁగెను.

III

గ్రీకులుజలనిధినిదాఁటి ట్రోయినగర సమీపంబునదిగి తమ యోడల నొక దాని వెనుక నొకటివరుసగనుంచి సముద్రతీరంబునఁ బెక్కుగుడారంబుల లేవఁదీసిరి.

చూపుమేరకు మీరిన శాత్రవులగుడారంబులను, శిబిరంబునుగాంచి ట్రోజను లాశ్చర్య మొందిరేగాని, తాము వారితో సరిగా డీకొనసమర్థులమనియో, చుట్టుపక్కలరాజులు వారిసాయమపేక్షించి వచ్చుటం జేసియో యేకారణముననో గుండెనిబ్బరముగలవారై భయపడరైరి. ప్రియామున్ననో ధైర్యశాలులు, బుద్ధిశాలులునైనట్టి యేఁబదిసుతులఁ బడసినవాఁడౌట జయలక్ష్మికి శంకింపఁడయ్యె. వారిలో నగ్రజుఁడైన "హెక్టారు" ఘనుండు. ఏలయన హెక్టారునకు దండు నడిపించుటలో మిక్కిలి నేర్పుగలదు. ప్రాణంబుకన్నమిన్నగ జూచుకొనఁబడు దేశాభిమానముగలదు. ఖ్యాతివహించిన వీరసమూహంబు గలదు. ఎంతవిపత్తు వాటిల్లినను దేవతలకైన నభేద్యంబై యాకసంబంటు పెనుదుర్గంబు గలదు. దానంజేసి వారు పోరాటంబు నల్పిసల్పి, కోటంబట్టఁ జేవలేక వచ్చినకార్యము నమకూరమిం జింతాక్రాంత స్వాంతులై తెల్లమోములఁ బెట్టికొని తమతమసీమలకుం జేరువారని వారెంచిరేగాని గ్రీకులలో నెట్టి యసహాయశూరులుండిరో, యెట్టిబాహుబలపరాక్రమశాలులుండిరో, యెట్టియనన్యసామాన్యబుద్ధిబలంబు గలవారుండిరో, బాగుగఁ బరిశీలింపకుండుట వారియందొక గొప్పలోపము.

ఎకిలీసు గ్రీకులలో శూరశిఖాగ్రణి; కాని తక్కిన వారు వానికిఁ జాలఁదీసిపోయినవారనిమాత్ర మెంచఁగూడదు. వెండియుఁ బరులు బాగుగ లేదని యనలేనట్టి మంచియాలోచనల నిచ్చుతెలివితేటలుగల యులిసీసుమున్నగు వారందుండిరి. చిన్నతనంబునుండియు గొప్పకయ్యంబులలో నారితేఱి తనతోడివారి మనుమలనే యిప్పుడు శూరులుగాఁ గాంచఁదగినంత ముసలివాఁడైన నెస్టారుగృహంబువీడిరాకున్న దప్పనువారెవ్వరును లేకయున్నను, ధైర్యశాలి కుండు నుత్సాహము తన్నుఁ బ్రోత్సాహపెట్టుటచే రణరంగమునందుఁ బగతురనెల్ల సాధింతుమాయని యోజించుచుఁ గూర్చుండెడి వీరులసభలోఁ దననైపుణ్యమును దెలివితేటలను గనఁబఱచుటకై యొక్కవేడ్కచిగురొత్తఁగాఁ దత్తరంబున నయ్యుత్తముండును వేంచేసెను.

ఏకార్యముగాని యీమహానుభావునితోఁ జెప్పక చేయుట పాపమనియు, నాశనహేతువనియు గ్రీకులెంచిరి.

యుద్ధ మారంభమయ్యెను. ఇరుప్రక్కల నల్లపెల్లుగ వెల్లువలై పాఱఁదొడంగె. క్రమక్రమంబుగ వీరవారంబెల్ల క్షీణించుచుండె. వత్సరంబులకు వత్సరంబులె గడచిపోవుచుండె. కాని పోరాటమెన్నటికైనఁ దగ్గునట్లు తోఁపదయ్యె. ఒకప్పుడు వీరుగెలుతురనియు నొక్కప్పుడు వారుగెలుతురనియుఁదలఁచుటయేగాని తుదకెవ్వరు గెలుచునట్లు లేదయ్యె.

ఈమానవులకయ్యంబె దేవతలకుఁ గూడ సొంపునింపెఁగాఁబోలు. కాకున్న ఒలింపస్ గుబ్బలిపైఁ గూర్చుండి కడువేడ్కతో నాఘోరసంగ్రామంబుఁ జూడనేర్తురే ! ముదంబున నుభయపక్షంబులకు నాదారుణంబగు ప్రవిదారణంబున సాయమొసర్తురే !!

హేరా ఎతీనులు మొదటినుండియు గ్రీకులఁ బ్రేమించుచున్న నిప్పట్ల మఱింత ప్రేమించుటకు పేరిస్ కారణంబని యందఱెఱుంగుదురు. వీరు పేరిసువంశనాశనమునకు, కుముదబాంధవు రాకకై నిరీక్షించు చక్రవాక పక్షులకైవడి నెదురుచూచుచుండిరి.

గ్రీకులు తమదేశంబులఁ బాసి పరరాష్ట్రంబులకు వచ్చుటచేఁదమబుభుక్షాపీడ శాంతింపఁజేయుటకై ఎకిలీసును, లేక పేరుబొందిన మఱియేవీరునో; ప్రక్కపల్లెలపైఁగాని పట్ట

ణములపైఁగాని పడి యాహారముఁ దెచ్చుటకై పంపుచుండిరి. అట్లుపంపఁబడినవారు భోజనపదార్థంబుల స్వీకరించుటయేగాక నిరపరాధులగు మానవులఁజంపి స్త్రీలఁజెఱఁబెట్టి బానిసలుగఁజేసి బంగారము, వెండి మొదలగు వానితోఁ జేయఁబడిన వస్తువుల దోచుకొనిరాఁదొడంగిరి.

IV

తొమ్మిదిసంవత్సరములు గడచిపోయెను. పదియవసంవత్సరంబున యుద్ధమంతమొందునని గ్రీకులకు మతగురువు చెప్పియుండుటచేఁ దప్పక యాయేఁడాదిలో వారు శత్రువుల పురమును నాశనముఁజేయుట తప్పదని వేచియుండిరి.

గ్రీకులు ఆరిసుకడ నిర్మలమౌజలంబుతోఁ బాఱుసెలయేటిచెంత వృక్షచ్ఛాయలనున్నతఱి దేవతలకుఁ బెక్కుయాగంబుల బలిసిచ్చుచుండిరి. అప్పుడొక గొప్పరాక్షసి వృక్షశిఖరమున నెనిమిది పిల్లలఁబెట్టుకొనియున్న యొక్కపక్షి గూటికిఁబోయెను. పాపమాపిల్లలు భీతిచే "కిచకిచ"మని యార్చుచుండ నది యాపక్షుల నొక్కదాని వెనుక నొక్కదానిగ భక్షించుచుండెను. తుదకుఁగులాయము చుట్టు తిరుగుచున్న తల్లిపిట్టను గూడఁ బట్టంబెట్టుకొన్న వెంటనే యారక్కసి నిచ్చలమైన గ్రావంబైయుండెను. దానియర్థంబేమని గ్రీకులు గురువు నడుగంగా మీరు తొమ్మిదియేండ్లు యుద్ధమాడి పదియవయేట జయంబొందెదరని చెప్పెను.

పదియవయేఁడారంభించెను. ఇప్పుడే గ్రీకులలోఁగలహములుద్భవిల్లెను. ఎగమమ్నాను దోచుకొనబయలుదేఱి క్రిసెయిసను నొకచక్కనిచానను దోడ్కొనివచ్చి దానిసఁగఁజేసికొనెను. ఆమెతండ్రి మతగురువు. అతఁడు తనసుతగతి తెలిసిన వెంటనే తనయను విడిచినచోఁ బెక్కుధనం బిచ్చుటకు వినయపూర్వకముగా గ్రీకులనడుగ ఎగమమ్నానుతప్ప నందఱునొప్పుకొనిరి. అతఁడుమాత్రి మట్టివాక్యంబులు తనకడ నుడువవలదనియు నింకొక పర్యాయమాతఁడుతనకన్నులఁబడిన ఘోర శిక్షనొర్వఁడౌననియు నుడివెను. పాపము! తండ్రిమోము వాఁడువాఱ వెడలిపోయి వారిపైఁబగఁదీర్చుకొన "అపోలో" ను ప్రార్థించెను. అటుపిమ్మట వీరిపశువులకొకవిధమైన రోగమువచ్చెను. అది రానురాను జంతువులతోపాటు మనుష్యులనుగూడఁ బీడింప మొదలిడుటఁజూచి ఎకిలీసు కాల్ కసును గారణమడిగెను. అతఁడు కారణంబుఁ జెప్పినచో కారకుఁడైనవాఁడు తన్నుఁబగుల బాధించుననిచెప్పి తన కెట్టిరాపద రాకుండ "ఎకిలీసు" అభయమిచ్చుచో దెలిపెదనన నతండు సమ్మతించెను. అంత కారణము గురుతనయనుదెచ్చి యుంచుటయనియును తమంతట తాముపోయి యామెను తండ్రికొసంగవలయుననియును క్రిసెయిసుకు బదులు తామేమియుఁగోరఁగూడదనియును గురువుచెప్పెను. ఎగమ్నానందుల కిష్టపడనివాఁడైనను స్వదేశీయుల సంరక్షణార్థమై యొడంబడక తీరదయ్యె; కాని, యామెకు మాఱుగా మఱియొకకాంత గావలెనని ఎకిలీసునడిగెను. దానికిఁదాను ట్రోయి బట్టుకొనినవెనుకఁ జూడవచ్చునని యతఁడుప్రత్యుత్తరమిచ్చెను. గురువునకభయమిచ్చుటచే లోనరగులుచున్న కోపము ప్రజ్వరిల్లి తానంతదనుకనుండ వీలులేదనియును ఉన్నను ఎకిలీసుపాలనున్న బిసెయిస్ తప్ప వేఱొండుపడంతి యక్కఱలేదనియును తానీయకున్న బలవంతముగానైన నక్కలికిని బొందఁగలననియును నతఁడు పలికెను. ఇద్దఱుఁ గోపమతిశయిల్లె ఇరువురు కన్నుల నిప్పులురాల్చిరి. తుదకు విసిగి ఎకిలీసు దానిసకైతగవులాడఁగూడదనియు సాయమొనరింపవచ్చిన తన్నట్టియపకీర్తిపాలుచేసెననియు వెంటనే నిజబలంబుఁదోడ్కొనిపోసిద్ధమయ్యెను. ఎగమమ్నానులత్యుపెట్టఁడయ్యె. అపుడు ఎకిలీసు తన చేతికత్తిపైనఁ "ఇది చెట్టునుండికొట్టఁబడినవెనుక నెన్నిపాట్లుబడినను నెట్లుచిగురింపకయుండునో యట్లే నాసాయంబులేకపోవుట వీరు జయంబుపొందకుందురుగాక" యని యేమేమియో చెప్పి వెడలిపోయెను. వానిసైనికులు "మెర్మిడన్సు" యుద్ధముచేయుటమాని తమగుడారములలో వినోదముగా నాటపాటలతోఁ గాలముగడపుచుండిరి.

అట్లు యుద్ధరంగమును వీడినవాఁడు తనయోడకడకేగి వీరిజగడంబుఁజూచుచుండె. ఎగమమ్నాను బలాత్కరించి యానాతిని దెప్పించుకొనియెను. పిమ్మట గురువువద్ద కాతనికూఁతుం బంపిరి. ఇట రోగమునశించెను.

గ్రీకులుయుద్ధమునకుఁ దిరిగిసిద్ధపడుటఁజూచి ట్రోజను
లు వారినెదిరింపఁ గోటవిడిచి బయటికివచ్చిరి. ఇరుదెగలయం
దు ముందుకాల్బలమునుంచి వెనుక గుఱ్ఱపుదళములనిలిపిరి.
రాజులశ్వారూఢులై యుద్ధస్థలికి వేంచేసిరి. ట్రోజనులలో పే
రొందిన పేరిసు వాఁడు ముందఱికివచ్చి "నాతోఁగయ్యంబొన
ర్ప మీలోఁబోటుమానిసియెవ్వం" డనియడుగ మెనిలాసు సం
తోషముతో తురంగంబుదిగి భార్యనులేవఁ దీసికొనిపోయిన
శత్రునిచేతులారంజంప నిశ్చయించి చొఱుచుకొని ముందఱికి
వచ్చెను. అదియేమివింతయోగాని మెనిలాస్సుమోము వీక్షించి
నయాక్షణంబ పేరిసునకొకవిధమైన భయంబావరింపఁ బిఱుం
దకేగి తనదేశీయులలో డాగికొనెను. అంత వానియన్న హె
క్టారు తమ్మునిధైర్యసాహసమ్ములకెంతయు మెచ్చుకొని యిట్ల
నియె." నీసాహసము పరకాంతను దొంగిలించుటయందుఁగాని
మఱియెందులకుఁబనికిరాదు. ఇది యుద్ధసీమగాని యాటలాడు
కొనురంగముకాదు. పిల్లనగ్రోవినూదుటయందుఁగలనేర్పు మె
చ్చునిందెవ్వరునులేరు. నీచక్కనిమోమునుఁజూచి నీకురులఁజూ
చి మోహించువారిందులేరు. సిగ్గులేక- కుక్కవలె శోకము
డుచుకొనెదవేల— ఛీ!— ఛీ— పురుషజన్మమెత్తితివి. మూతిపై
మీసమున్న— రాచబిడ్డవైనరమ్ము—" అట్లగ్రజుఁడు దూ
షించుపలుకులు ములుకులవలె వానియెదవ్రక్కలుసేయ నన్న
కు నడ్డమువచ్చు అన్నా! ఇఁక దూషింపఁబోకుము. నా నడ

తనుదలంచుకొన్న నాలోనాకే సిగ్గగుచున్నది. నామూలంబున
నేగదా యిట్టికలహముద్భవిల్లినది. కావున మీరునువారును
గలహించుటమానుఁడు. నేనుహెలనుకొఱకు మెనిలాసుతోఁబో
రాడెద నని పేరిసనెను. తమ్మునికోర్కె విరోధులకుఁదెల్పఁగా
మెనిలాసందులకు సమ్మతించెను. కాని యాజగడమునందు గె
ల్చినవానివైపువారు తమయిష్టమువచ్చినట్లు చేయవచ్చుననియు
నోడిపోయినవానివైపువా రూరకుండవలయుననియు మునుసలి
రాజైన ప్రియాముడువచ్చి ప్రతిజ్ఞసేయవలెనని గ్రీకులడుగగా,త
మకోర్కె ప్రకారము ప్రియాముడువచ్చి యొప్పుకొనెను.

ఒకవేళతమకోమరుండె యోడుటతటస్థించినఁ జూచుట
కష్టతమంబుగనుండునని యెంచి ప్రియాముఁతిరిగి దుర్గముఁ బ్రవే
శించెను. ఇటవీరుపోరాడుటకై హెక్టారు యులిసిసులచే నొక
స్థలమేర్పఱుపఁబడియెను. ముందు పేరిసు బల్లెంబుతో మెనిలా
సు డాలును బొడిచెను. కాని డాలునకేహానియుఁ గలుగలేదు.
వెంటనే మెనిలాసు తనయిష్టదైవమునుప్రార్థించి బల్లెంబుతో
నెదుటవాని డాలుఁ బొడువ నయ్యది చొరుచుకొనిపోయెను. స
మయంబున కతండొకప్రక్కకుఁదిరుగుటచే నది వానిశరీరము
ను గీచికొనిపోయెను; గాని లేకున్నచో నాఁడె పేరిసు కాయ
మ్ముగాయమ్ము కావలసెను. అటుపైని మెనిలాసు ఖడ్గమునెత్తి
నెత్తిపైఁగొట్టఁ గరవాలము మూఁడుముక్కలయ్యెను. అంత
నావిటునిసంతమొందింపఁజేయవలెనన్న తలంపున వానిపైఁబడి

శిరస్త్రాణముఁ బట్టెను. అదిగాంచి పేరిసునందు కృతజ్ఞతగల "ఎఫ్రొడైటు" అగోచరయైవచ్చి కిరీటమునకుఁ గట్టఁబడిన త్రాడు వదులుచేసి వానిశిరస్సుపట్టునువదలించెను. మెనిలాసుచేతిలోఁ గిరీటముమాత్రమే యుండెను. దానిని బాఱవైచి వానిని బొడుచుటకై మెనిలాసు బల్లెంబుం బట్టెనుగాని పేరిసందుఁ గనఁబడఁడయ్యెను. ట్రోజనులలో డాగియుండెనేమోయని మెనిలాసు వెదకుచుండెను గాని యతఁడందును గనంబడఁడయ్యె. హేయమైన యట్టి కార్యమును జేసి యందఱి ప్రాణోపద్రవమునకుఁ గారకుండై యున్న యాతఁడు నానబొత్తుగ వీడి పాఱివచ్చినను స్వదేశీయులుమాత్రము మూరకుందురా? ఇదియంతయు నెఱింగియే ఎఫ్రొడైటు వానిని దనగృహంబునకుఁ దీసికొనిపోయెను.

హెలెనన్ననో "ఏమౌనా" యనియత్యాతురతతోఁ జూచుచుండి తన మొదటినాథునికె జయమగుఁగాకయని మనసునఁదలఁచుచుండెను. దీనికిఁ గారణము లేకపోలేదు. ఎఫ్రొడైటుమాయచే పేరిసపుడు మిగుల నందమైనవాఁడుగాఁ గన్పించెనేగాని మెనిలాసునకన్న సొగసరి కాఁడు. ధీరుఁడు కాఁడు. ధీమంతుఁడు కాఁడు. ఐనను నాట్యము చేయుటయందును బిల్లనగ్రోవి నూదుటయందును మెనిలాసునకన్న పైచేయియే ఇదియంతయు వానితో లేచివచ్చిన వెనుకఁ దెలియుటచే నామెభర్తనువీడి వీనిని వెంబడించి వచ్చినదినంబు మొదలు కడువిచారింపఁజొచ్చెను.

పేరిసట్లుమాయమౌటఁగాంచి ఎగమెమ్నాను ట్రోజనులఁజూచి "నాయన్న మెనిలాసు జయించె. ఒడంబడిక ప్రకార

ము మాచిత్తమువచ్చినట్లు చేయవచ్చునుగాన హెలెనుం దోపాటుగ నామె తెచ్చినధనము నగలు యావత్తు మావంతు చేయవలయు" నని ప్రకటించెను. ట్రోజనులరూపుమాప దీక్షవట్టినహీరా; ఎతీనిలు యుద్ధమింతటితో ముగయునన్న సమ్మతిఁ బొందక యుండిరి. అందుచే ఎతీని ట్రోజనులలో నొకఁడుగా వేషముధరించి వారిలోఁ బ్రసిద్ధికెక్కినట్టియు, ప్రియామునకుసాయం బొనర్పఁదనజనులఁదోడ్కొనివచ్చినట్టియు పండారసను శూరునికడకేగి "పేరిసుయొక్క శాత్రవునిపీచమడంచి వానిదయకుఁ బాత్రుఁడవగుటకు నీకింతకంటె మంచియదను చిక్కఁబోదు. నీబాణంబులన్నియు సూటితప్పక పరునిజంపునటులఁ జేయ వేగ ఎపోలోను వేడుకొనుము" అని చెప్పెను. అతఁడందులకుసమ్మతించి మరుగుననుండి మెనిలాసుగుండెపై నొకములికి పఱపెను. సమయంబున కెతీనిసాయంబొనరింపకున్న మెనిలాసు నాఁడు కీర్తిశేషుఁడై యుండవలసిన దే.

ఇట్లతండు చేయుటవలన నొడంబడికమీఱుటయై తిరిగి యుద్ధము ప్రజ్వలించుటకు మూలంబయ్యె.

VI

గ్రీకులలో డయోమిడసను నొకవీరుఁడుగలఁడు. వీనిని ఎతీనిమిగులఁ బ్రేమించెను. ఈతండింతకుమున్నె పెక్కండ్రు ట్రోజనులఁ దెగటార్చె. నేఁడును తనసాహసంబుఁ జూపించుచుండ నెవ్వాఁడు మరుంగుననుండి మగువకైవడి మెనిలాసుపై బాణము

బోవిడిచెనో యట్టి పండారసు వాని భుజంబు సూటిగ నొక్కలకొరివిసువ నది వానికవచంబుఁ జొరుచుకొని వానికుడిభుజంబును గాయంబుఁ జేసిపోయెను. అదిగాంచి పండారసు తనగొప్పతనంబు వెల్లడిఁ జేసికొన "మిత్రులారా! గ్రీకులలో దిట్టరి పసనశించె. ప్రాణముల నల్పకాలంబులో విడువనై యున్నవాఁడు. ఇఁక వారిపైఁబడి దోచుకొనుఁడని యఱచెను. డయోమిడసు పోరొనరింపనశక్తుఁడై యుద్ధసీమవీడి సమీపముననున్నవాని చేఁ దనగుచ్చుకొన్న ములికిదీయించుకొని తన్ను గెల్చినట్లు డంబములఁ గొట్టుచున్నవానిని జేకొన శక్తి వేగంబ యొసంగుటకై దైవమును బ్రార్థించెను. వెంటనే యెక్కడలేని బలము సాహసము వానికిఁ జేరెను. అపు డతేని వచ్చి సీవాజికిఁబొమ్ము. ట్రోజనులెగాక సురలుకూడ నిన్నెదిరించుచుండిరి. మేఘంబునఁ బ్రచ్ఛన్నులై వారు నిన్ను" జేకొనుచుండిరి కావున వారెవ్వరో నీవు తెలిసికొనుటకై చూడశక్తినిచ్చుచుంటిని. వారలపై మాత్రము బాణముల విడువకుము. ఐనను ఎఫ్రొడైటు వచ్చిన దానిని విడువకుమని చెప్పెను.

డయోమిడసు మగుడ సింగంబుకైవడి ముందఱికిఁ గుప్పించి నిలిచెను. ఇంతకుమున్నె యరాతినాశనముం బ్రకటించునట్లు గన్పట్టిన యాకృతహస్తుఁడిప్పుడు మఱింత భీష్మాకారంబు ధరించియుండెను. ఇశ్వట్లనతండు పండారసును జంపి ఎఫ్రొడైటును హింసించి ఎపోలోనుడీకొని వానిసుతుని ఎనియాసును గాయపఱచి వెనుకఁ దనగుడారముఁ జేరెను.

VII

తిరిగి హెక్టారు యుద్ధము నాపించి తనతోఁ బోరొనరింప నెవ్వరైన రావలయుననియు, గెలిచినవాఁడు రెండవవాని కవచంబు స్వీకరింపవచ్చుననియు, చంపఁబడువాని శరీరము వారివారికిఁదగు మర్యాదలతో దహనము సేయ విడువవలయునని యుఁ జెప్పెను. అంతం దొమ్మండ్రుగురు గ్రీకులు వానితోఁ బోరాడఁ దమంతఁ దాము ముందఱికి చొఱుచుకొనివచ్చిరి. అందుచే గ్రీకులు వారిలో నొకని నేర్పఱచుటకుఁ బాచికలు వేయనది భీముఁడనఁ జెల్లు ఎజాక్సు" పాలఁబడెను. అది యదృష్టంబని యెద సంతోషవీచిగాఢపరంపరలం దేలియాడ నఖశిఖపర్యంతము కవచంబు ధరించి తననిలువెత్తుగల డాలుఁ జేఁబట్టి యానందముప్పొంగఁ బెండ్లికొమరునివలెనే చిఱునవ్వులు చెక్కులఁ జెంగలింప నాజికి విలాసంబుతో సిద్ధమయ్యెను.

తనయెకిమీనితోఁ బోరాడునట్టి బలాఢ్యుండొకఁడు వచ్చుచుండెనన్న మాట విన్నతోడనే ట్రోజనులకొక విధమైన భయముపుట్టెను. బింకంబుగా నట్టి పల్కులు పల్కినను హెక్టారునకిపుడు ధైర్యము చలించెను. ఎజాక్సెంతగుండె నిబ్బరముగలవాఁడోగాని విరోధిం జూచి "కోపంబుతో ఎకిలీసు వమ్మువీడి తనయోడం జేరినను నీతోఁ బోరాడ సమర్థుండింక లేకపోలేదుసుమీ!—కావలయునేని ముందునీవె నన్నుఁ గొట్టు'

మనియెను. ఇరువురును ముందుబల్లెంబులతోఁ గొట్టుకొనిరేగాని యిదిమెనిలాసు పేరిసులకు జరగినట్లే జరగెను. అంతవారు ముష్టియుద్ధంబొనర్చి వెంటనే గొప్పశిలలంబట్టి రువ్వుకొనిరి; ఆపైకరవాలంబులతోఁ బొడుచుకొనఁజొచ్చిరి. ఇంతలోవీరికలహముఁజూడలేక యొదిగెనోయనఁ గర్మసాక్షియగు భానుఁడు పశ్చిమాద్రిమాటునకుంబోయెను.కనుక నాఁటికి యుద్ధమునాఁప వలసివచ్చెను. వారువీడిపోవుటకుమున్ను మిత్రభావంబులతో వెడలుచున్నట్లు తెలుపఁ దమతమ ప్రియవస్తువుల మార్చుకొని యేగిరి. శత్రువులైయుండి, యొకరినిజంపనొకరుద్యుక్తులైయుండి, కాయంబులగాయంబులొనరించుకొని, తిరిగి యెప్పటియట్లకయ్యంబుజరుపనుండియు, నెయ్యంబున వారట్లు వెడలుటయనునది కరంబాశ్చర్యంబౌసంగతి.శత్రువన్న మాత్రమ్మున నీచముగ నీక్షించుట వారివారి యల్పబుద్ధులఁ దెలియఁ జేయునేగాని వారివారియుదారగుణంబుల వెల్లడి చేయనేరవు.

నాఁటిసాయంకాలము ఆంటినోరు సభఁదీర్చి " మనమె ముందుశపథము మీఱితిమి. మనము జయమొందనేరము. తుదకు నిలింపులకుఁ గూడ మనపైనలుకవొడము. కావున హెలెనును ఆమెభాగ్యమును వారికొప్పగించుటయే యుత్తమం" బనిచెప్పిన తక్షణంబ కాలునికైవడిఁ గన్నులెఱ్ఱఁజేసి విస్ఫులింగములరాల్చుచు నెలుఁగెత్తి మేఘము భాతి గర్జించుచు "అంత వారితో సంధిఁ గావింపఁ గోరెదరేని దానిభాగ్యంబునిత్తుమేగా

ని హెలెనును మాత్రము వీడము.ముమ్మాటికివీడ" మనిపేరిసెఱచెను. ఈసంగతి గ్రీకులకుఁజెప్ప వారందుల కెంతమాత్రమీయకొనరైరి.

తిరిగిపెనుకువ ప్రారంభించుటకుముందుగనిరుతెగలవారు తమతమ శవములఁ దగుమర్యాదలతో దహనమొనర్చిరి.

గ్రీకులు తమచుట్టు నొకబలమైనట్టియు, నెత్తైనట్టియు గోడనొకదానినిగట్టి దానికిఁబెక్కు ద్వారములనుంచిరి. చుట్టును లోతైన కందకముగూడఁ ద్రవ్విరి.

VIII

ఒకనాఁటిరాత్రిభాగంబున గ్రీకులలోనొకగొప్ప సందడియయ్యె. అదివిని తమకువినాశకాలమాసన్నమయ్యెనని యందఱు నిశ్చయించుకొనిరి. ఇంతకుముందెవ్వరుగెలుతురో తెలియకపోయినను గ్రమక్రమంబుగా గ్రీకులులొంగునట్లు గన్పించి తమకైనిర్మితమైనకోటఁ బ్రవేశించిరి. ట్రోజనులన్ననో వెంటనే వారిఁ దఱుముటకువలనులేకుండ సూర్యుఁడస్తమించుటచే జగడముముగింపవలసెఁగదా యనివిచారించుచుండిరి.గ్రీకులిఁక నటనున్న మర్యాదదక్కదని యెంచిపాఱిపోయెదరేమోయని పగతురెంచివారలఁ బోనీక హతమార్పఁ బెద్దపెద్దమంటలవేసి కాచియుండిరి. గ్రీకులలో శూరులకుఁగూడ ధైర్యముచలించెను. ఎగమమ్నాననకుమతి స్థిమితముగ లేదు. తానోడిపోవుటయొకటియు, తనయాజమాన్యమువలనఁ గీర్తిపోయి యపకీర్తి

వచ్చెననియు, నింతకు వారట్లు దోచుకొని రానీక కాపాడు కిలీసుమనసు నొప్పించి వెడలఁగొట్టితిననియు వీనినన్నిటిని దఁ చుకొని పరిపరి విధంబుల విచారించుచుండెను. ముందు రానున్న యవసరము యోజింపక యట్టిశూరుని నిష్కారణముగా నొక్కనాతికై వదలుకొంటినని తద్దయుఁజింతించి యిప్పుడతనికోపముశాంతింపఁజేయుటకైననేమి తమ్ముఁరక్షింప వేడుకొనుటకైననేమి గొప్పబహుమానములనిచ్చి ఎకిలీసుకడకు కొందఱు శూరులఁబంపెను. పట్టిపట్టి బలవంతముగఁదీసికొన్న బ్రిసయిసునుగూడ వానికడకుఁబంపెను. ట్రోయినిబట్టిన వెనుకఁ దనయిచ్ఛవచ్చినంత ద్రవ్యంబుఁ బొందవచ్చుననియును, తాము సురక్షితముగఁ దమసీమలఁ జేరిన వెనుకఁ దనకుఁజెందిన యేడుమంచి నగరముల వాని పాలు చేయుటకును తన పుత్రికలలోఁ జక్కని దానినిచ్చి యల్లునిగాఁ జేసికొనుటకుసిద్ధముగానున్నటులను వార్తలఁబంపెను. ఆవర్తమానములఁదీసికొనిపోయినవారన్నో వాని పేర్మిసఖులైన యులిసిసు, ఎజాక్సులు, వానికిచాలకాలము గురువైనఫాయినిక్సు ఎకిలీసుతనకడకు వచ్చినవారిని మర్యాదతోఁగలసికొనెను. వారు తమరాకకుంగల కతంబెఱింగింప నతఁడు కలనుకు రాసమ్మతింపఁడాయెను. ఎగమెమ్నాను పలికిన పల్కులు వాని డెందమును బాగుగానాటుకొని యెప్పటికిని మఱువఁదలంచుకొన్నను జ్ఞప్తినుండి పోవయ్యెను. అందుచే నతండు స్వదేశనాశనమును, పేర్మిసఖులచావును వినఁగుతూహలి

యైయుండె. వీరురమ్మని బలవంతపెట్టుటచేత "యుద్ధమైనను చూడక తిన్నగానాలెంకికేగెద" నన వచ్చినవారు వచ్చినటులే పోవలసివచ్చెను.

IX

ట్రోజనులు శ్రమఁబాపుకొనుటకు మఱునాటినిశిని సంగీతములతోడను, ఆటపాటలతోడనుఁ గాలముగడపుచుండిరి. గ్రీకులీయలుకును విని తమపైవారు రాఁగూడదని సమయంబునవచ్చుటచే నీతూరి ముప్పుతప్పకదాపించెనని బెగడొందిరి. అందుచేఁ దమసేనాసంరక్షణార్థమై—ఎగమెమ్నానుమఱికొందఱును దమంతఁదామే కావలివాండ్రు సరిగాఁ గాచుచుండిరో లేదో చూచుటకుఁబోయిరి. సేవకులు తమపనిఁజేయుటయందు శ్రద్ధవహించియుండుటఁగనిపెట్టి వారప్పట్ల నేమి చేయుటయని ప్రసంగించుచుండిరి. అపుడు నెస్టారులేచి" మీలో నెవ్వరు వారి గుడారములకేగి వారు సంభాషించు భాషణములవిని వారిలో గొందఱిని ఖైదీలక్రిందఁగొని రాఁగల్గుదు" రనియడుగ డయొమిడసా కార్యభారముతన నెత్తిపైవైచికొనెను. అపుడే మహాగురు శూరులుకూడ లేచి యాపనికిఁ బయనమైరి. అదిచూచి ఎగమెమ్నాను వారిలో నెవ్వరైననొకని తీసికొనివెడలుమని చెప్ప డయోమిడస్ యులిసిసును రమ్మనెను. వారు వెంటనే కవచంబుల ధరించి ప్రయాణమైరి.

అటహెక్టారన్నో తానుగూడఁ గొందఱు వేగులవాండ్రఁబంపవలయునని నిశ్చయించుకొని గ్రీకులకడకుఁ బిచ్చన్న

వేషంబునఁబోయి తాము దురంబుననుండి తొలంగ నెంచుకొనుచుండిరో లేదో కనుఁగొనివచ్చువానికి గ్రీకులవద్దఁబట్టుకొన్న వానిలో మంచిజాతిబాబానిత్తుమని చెప్ప డోలన్ అనువాఁడు ముందఱికివచ్చి "ఎకిలీసెక్కుకత్తులాని నీయవలయు". నన హెక్టారుసమ్మతించెను.

యులిసిసుడయోమిడసులు నెమ్మదిగవచ్చుచున్నంత యులిసిసు తనతోడివానినాపి "ఎవ్వరో యీమార్గంబున వచ్చుచున్నట్లున్నది. రహస్యంబుల నాలకింపవచ్చుచున్న వేగులవాఁడో శవములదోచుకొనవచ్చుచున్న బుద్ధిహీనుఁడో నాకుఁదెలియదు. ఇపుడు మనమాఁగిమనలదా, టిపోయినవెంటనేవానింబట్టుకొనవలయు"ననిరహస్యముగాననెను. వారుశవములతో పాటు పరుండి డోలను తమ్ముదాటిపోయినదనుక నుండి వెంటనేవానివెనువెంట పరుగెత్తిరి. వారింగాంచి తన్నుబిల్వఁబంపఁబడిన తనయేలిక సేవకులనియే డోలనెంచెను గానితన్ను సమీపించి మాటలాడక తనవేయుప్రశ్నల కుత్తరంబీయకుండుటఁజూచి తప్పక శత్రువులనినమ్మెను. అందుచే వేగమ తన పిక్కబలముఁజూపెను; కాని డయోమిడసు "నిలునిలు; నిలువకుంటివేని నీప్రాణములు నీవికావు" అని యఱచుచు వానిమీఁదినుండి దారికడ్డంబుగ బాణంబుగ్రుచ్చిన వాఁడాగెను. డోలను భయకంపితుఁడై పగతురఁగాంచినతోడనే కనులనీరు గ్రమ్మనేడ్చుచు "రక్షింపుఁడు. నేనుగొప్పయింటిబిడ్డను. ఆగర్భశ్రీమంతుఁడను. నాజనకుఁడు నాయంగలార్పు నాలించెనేని యెంతబహుమానమైనను మీకిచ్చి నన్నుఁగైకొనును" అనివేడుకొనెను. యులిసిసు వానిఁగాంచి "ప్రాణంబులకై భీతిల్లవలదు. నీవెవ్వఁడవు? ఎందునిమిత్త మింతగాఢాంధకారమున నిందుఁ గ్రుమ్మరుచుంటివి? వేఁగులవాఁడవా? కావా? నీసంబంధించిన మఱియేకార్యము మీఁదనైనఁ బోవుచుంటివా?" యనిప్రశ్న వేయ నిజముకక్క వేసెను. అదివిని "ఓయివెఱ్ఱివాఁడా! ఎకిలీసుగుఱ్ఱము వానికిఁదప్పఁ దదితరులకు లొంగునని యీ నీయభిప్రాయము?—పోనిమ్ము. దానికేమిగాని హెక్టారుగుడారమెచ్చట నున్నది? దానినెందఱు కాపాడుచుండిరి? దానికడకుఁ బోవిలుచిక్కునా?" యనియులిసిసడిగెను. హెక్టారువాని సోదరులు పరులురావీలు చిక్కకుండుటకై నడుమనుండిరనియు, నాఁటిరే యందఱు గాఢసుఖనిద్రాపరవశులై యుండిరనియు, డోలనుచెప్పెను. ఇట్లతఁడు కొన్నిసంగతులు వెలిఁజేసెను; కాని డయోమిడిసువానిని విడిచినచో స్వదేశీయులగుట్టు విదేశీయులకుఁ జెప్పినవాఁడు, విదేశీయులగుట్టు స్వదేశీయులకు మాత్రము చెప్పఁడా యనియెంచి తనమనోనిశ్చయముం దెల్పి వానినేలపాలుఁ జేసెను. వానిదుస్తులు డయోమిడిసు ధరించి తమతురంగములతో నున్న త్రేసియన్సకడకుడోలనుచెప్పిన దారిని గ్రీకులిద్దఱుపోయిరి.

గాఢనిద్రలోనున్న థ్రేసియన్నులకడకు వారేగి యొక్కొక్కనిం జంపుచుం జంపినవారల నొకవైపునకీడ్చి వారియశ్వములం దోడ్కొనిపోవ దారిం జేయుచుండిరి. డయోమిడీసు తానుచేయుచున్న ఘోరకృత్యంబు తెగించి చేయుచుండవలసినదేగాని ఎథేన" తిరిగి మీయోడలవద్దకుం బోవుట మఱచెదరేమోసుమా " యని చెవిలో నూదుటచే వెంటనే వారుగుఱ్ఱములనెక్కి వైరులతురంగములతోం బాఱిపోయిరి. అట్లుపోవుట వారికి చాలలాభకరంబయ్యె. చంపంబడిన శూరులమూల్గులొకని లేపెను. వెంటనేవాండు విరోధులు చేసినపనిం గాంచి యెలుంగెత్తి యార్చి మిగిలినవారిని లేపెను. అప్పుడు తమకుం గల్గిన నష్టమును థ్రేసియన్ను ట్రోజనులు తెలిసికొని వారివెనుక వచ్చిరిగాని కార్యము నిష్ఫలంబయ్యె.

అటగ్రీకులు గుఱ్ఱపుడెక్కలయలుకును విని యక్కజంబందుచుండిరి. ఫలయన వారు సురక్షితంబుగ వచ్చుటకై యెదురు చూచుచుండిరేగాని విరోధుల తేజీలం దెత్తురని వారనుకొనరైరి.

మఱునాండు గ్రీకులు త్సాహముతో ట్రోజనులడీకొనిరి. ట్రోజనులు మాత్ర మానాండు తప్పక కయ్యమంత మానరనియు నందులోం దామె గెలుతుమనియు నమ్మియుండిరి.

గ్రీకులానాండు గొప్పసాహసముం జూపిరి. నాండు ట్రోజనులేగాక యనిమిషులు వారిం ధిక్కరింపం జొచ్చిరి. అందుచే నా

దినంబునం బేరుంగాంచిన వీరనికాయంబులోం గొందఱిశరీరములు గాయములయ్యెను. అట ఎకిలీసు నావపైం గూర్చుండి బవరానందిలకించుచుండెను. ఆసమయంబున జరాభారయుతుండైన నెస్టారు గుఱ్ఱమెక్కి వాయువేగంబున రణరంగంబు నావలవీడి నావలకడకుం బోవుచుండుటం గాంచెను. నాసిప్రక్క గాయంబునొందిన యొకవీరునిం జూచి తనమిత్రుండును మంచివైద్యుండును, విలువిద్యం బ్రవీణుండును నైనమెకానై యుండనోపునని ఎకిలీసుతలంచి యది యేమాత్రము సత్యమో కనుంగొనిరమ్మని తనమిత్రుని "పట్రోక్లసును,, పంపెను.

పట్రోక్లసు ఎకిలీసు బాల్యసఖుండు కాలముజరగనకొలంది వారి నేస్తము బలిసి యిపుడు ప్రాణసఖులైరి. ఇంతయననేల! ప్రపంచమంతయు నతనితోడనె యున్నదనియును, వానికన్న నాప్తులు తనకు లేరనియు నతండు లేకున్నం దనజీవనము కూడ నుండంగూడదనియును, వాని ప్రాణంబుం గాపాడం దన ప్రాణమైన నీయవలయు ననియు మనమున ఎకిలీసెంచుటచే వారి నేస్తంబు వర్ణింపవలయునా?

పట్రోక్లసు నెస్టారుకడకేగంగా దనమిత్రుం డెంచినదంతయు నిజమని తెలిసికొని సఖునికిం జెప్పుటకై పోవుచుండ నెస్టారు వానినాపి యిట్లనియె. "మనకు సంభవించిన యాపద యిదియొక్కటియే కాదు. కటకటా! ఏమనిచెప్పుదు. గొప్ప

ముప్పు మనవారిలో గొప్పవారికి వాటిల్లె. యులిసను, డయోమిడసు, ఎగమమ్నానులుకూడఁ గృపాణంబులచే వారివారియొడలు తూట్లుగాఁగఁ బోరాడఁ జేవలేక తమతమ గుడారంబులలోఁబడియుండిరి. ఈయది గాంచిన వారు జయమెమానోయని యాతురముమెండయ్యెడు. సత్యమేజయమనుమాట యియ్యెడ బొంకువలెఁజూపట్టెడిని. ఇట్టియెడఁగూడ నట్టిఎకిలీసునకు జాలిలేదా? తనవారిని హింసించుట తన్నుహింసించుటకాదా? స్వదేశీయులరూపుమాపఁ జూచుచుండుట వానికి ద్రోహముకాదా? అక్కటా! హెక్టారువచ్చిమననావలఁ దగులఁబెట్టుదనుకఁ జూడఁదలంచియేయుండెనా? ఈయాజిలో గ్రీకులలోనెల్లశూరుండనిపించుకొనుమని చెప్పినతండ్రి వాక్కులనవలఁద్రోయుట యుచితమని నమ్మెనా? అయ్యో! ఇంతలేనికోపంబు బూనఁ దనకుఁదగునా!—నీవుచెప్పిన లోంగునేమొ? నీవుపోయి మాకొఱకైన సాయమొనర్ప వలయునని చెప్పుము. ఇవిగో! నీకు వందనములు—ఇంకను దానొప్పుకొనకున్న తనదుప్పటంబు నీకిచ్చి తనసైన్యంబునకు నిన్నధిపతినిజేసిపంపుమనుము. ఇట్లు గావించినచో ఎకిలీసుతిరిగి వచ్చెనని యెంచి ట్రోజనులు తప్పక పాఱిపోయెదరు. నీవిట్లు చెప్పిమమ్మురక్షింపఁ జూతువో నీదెసమీఁభారము. వాఁడుచేసిన కార్యమునకై ఎగమమ్నా నిదివఱకెచింతిల్లెనని తనకుఁ దెలియునుగదా! ఇంకను వానిపైఁ బగసాధింపనుంట యుచితమా—ఇఁక నేఁ జెప్పవలసినదేమియులేదు. అంతయునీకెస్పష్టము"

పట్రోక్లను నవనీతహృదయుఁడు. గ్రీకులకుమూడిన యిక్కట్టులకన్నులారఁగాంచినయప్పుడే వాని డెందము కొంచెము చలించెను. నెస్టారుపలుకులు విన్నతోడనే వానియెదనీరై తోడివారలస్థితింగాంచి కన్నీరు బొటబొట గార్చి ఎకిలీసు దరికేగుచుండెను. మార్గంబున నొకవీరుఁడు బాణహతిచే నేలవ్రాలి తనగుడారంబుఁ జేరఁ బ్రాకలేక వీనిఁగాంచి తనతొడలో గ్రుచ్చుకొన్న బాణమునుఁ దీసి యేదైన రసమువేసి గుడారమునకుఁ జేరదీయుమని వేఁడుకొన నతఁడట్లు చేసెను. ఇంతచే నతఁ డనుకొన్నంతవేగముగా మిత్రునింగలసికొనలేకపోయెను.

ఈలోపనే గ్రీకులకుమఱింతదురవస్థతటస్థించెను. పగతురదాడికిఁ దాళలేక వారుతమదుర్గంబుఁజొచ్చి ద్వారంబులమూసికాపాడఁకొనఁజూచిరి. ట్రోజనులన్నో వారివెంబడించి దుర్గమునకుబయట నిలిచి దానినిఁబట్టఁదమశక్తికొలంది యత్నించుచుండిరి. గ్రీకులు కోటబురుజులపైకెక్కి ట్రోజనులలోఁ జాలమందినిజంపుచుండిరి. కోటపైకెక్క సాహసించిన ప్రతి ట్రోజనుఁడు చచ్చి క్రిందఁబడఁజొచ్చెను. శీఘ్రకాలములోనే కందకమంతయు శవములచే నిండిపోయెను. హెక్టారుమాత్రము క్రిందినుండి సైనికులను ప్రోత్సాహపెట్టుట మానఁడయ్యెను. తుట్టతుదకు హెక్టారు గొప్ప శిలయొకండుగొని ద్వారకవాటంబునువేసికొట్ట నయ్యది వ్రక్కలయ్యె. ట్రోజనులు లోనఁ బ్రవేశించిరి. ప్రవేశించిముందటికిఁ జొరుచుకొనివచ్చుచుండిరి. యుద్ధమంతకంతకు నోడలదరికిఁబోవుచుండెను.

ఇదియంతయు పెట్రోక్లసు ఎకిలీసుకు గలసికొనక మున్నె జరిగియుండుటచేతఁ గన్నులనీరు వెట్టుకొని జరగినదంతయుఁ జెప్పి తానింకను బట్టుదలమీఁదనున్నచోఁ దనకత్తళంబు తనకిచ్చి, తనదండునకు నాథునిజేయుమని పెట్రోక్లసు, ఎకిలీసు నడిగెను. ఎకిలీసిదివఱకెంతక్రూరత్వముఁ జూపించినను, ఇపుడు స్వదేశీయులగతిఁ గాంచినవెంటనే హృదయము కరఁగి మిత్రుని కోర్కికి సమ్మతించెను. పెట్రోక్లసు వానియశ్వము నెక్కి, పిలియన్‌సుతుండు తక్కఁ దక్కినవారు పట్టఁజాలని పెద్దబల్లెంబు మాత్రము వీడి తక్కిన యాయుధంబుల ధరించెను. మిర్‌మిడోన్సు (ఎకిలీసుసైన్యము) వెనుకవకుఁ దీసికొనిపోఁబడుమనివిని యుత్సాహులైయుండిరి. పెట్రోక్లసు వెడలిపోవుటకు మున్ను ఎలీసు "నీవుట్రోజనులఁ దరుమవలయునేగాని కోటఁబట్టసాహసింపవలదని నొక్కి నొక్కి వక్కాణించెను.

ఎవ్వరైనసాయమై గ్రీకులఁబూర్తిగా నిర్మూలముచేయకుండఁగాపాడవచ్చుట కప్పుడే చాల నాలస్యమైనది. ఓడలచుట్టును గొప్పకయ్యంబు మొదలుపెట్టి చాలపొద్దయ్యెను. హెక్టారుమున్నగువారు వైరుల నావలఁదగులఁబెట్టయత్నించుచుండిరి. భీముఁడనఁజెల్లు ఎజాక్సు పెద్ద తెడ్డునుఁ జేఁబట్టి యొకనావపైనుండి యొకనావపైకి గబగబ పోవుచు ముందు నోడలసమీపించు వానిని దనపట్టిన తెడ్డుతోఁ బెద్ద పెట్టును బెట్టి చంపుచుండెను. ఆదినమున నతఁడుపయోగించినబలంబు వెంటనే యలసటఁబె

ట్టెనుగాని తటస్థించినయవసరమువలన బలంబంతయు నతఁడు వినియోగపఱచుచుండెను. ఒక్కయోడ పరశురామప్రీతియయ్యెనేని మిగిలిన నావలన్నియు నగ్నిదేవునిపాలవును. అట్లె జరగెనేని యొక్కఁడును నిజదేశమును జూడనోచుకొనక పోయియేయుండును. హెక్టారు "నిప్పు తెండు; నిప్పు తెండని యెడతెఱపిలేక యఱచుచుండెను. ఈలోన ఎజాక్సు ఆబరువు తెడ్డుఁబట్టలేక దానిని బాఱవైచి యొకతేలికదానినిఁ బట్టెను. శత్రువులు వాని నెదిరించుచుఁ గొంచెముకొంచెము ముందఱికి జరుగుచుండిరి. అట్టిసమయంబున నాకస్మికంబుగా "ఎకిలీసువచ్చె. ఎకిలీసువచ్చెనని గ్రీకులుసంతసింప ట్రోజనులుదిగులువడ ట్రోజనులలో నొకధ్వనిపుట్టెను. ఎకిలీసు నాయుధంబుల ధరించి వాని బాబానెక్కి వచ్చిన పెట్రోక్లసునుజూచి ట్రోజనులు ఎకిలీసనియే యెంచి యట్టివీరునిడీకొనఁజాలమని పిఱికిపికలై తెగినహారములోని ముత్యములట్లు నలుకెలంకులకుఁబరుగిడిరి. ఇంతదనుకఁ బగతురకులోంగి వెనుకవెనుకకుఁ బోవుచున్న గ్రీకు లుత్సాహాతరంగములచేఁ బెల్లెగసి, తదుత్సాహంబుచే వచ్చుసాహసబలంబులు ప్రోత్సాహపెట్ట ట్రోజనులఁ దఱుమఁజొచ్చిరి. తఱుముటయేగాదు. వారివీరవారంబునెల్ల మారణంబు నొందించుచుఁ బ్రతిలేనికోదండపాండిత్యంబు జూపించుచు విజయలక్ష్మిని బలవంతముగఁ బొందఁజూచుచుండిరి. వచ్చినయతండు ఎకిలీసుకాఁడని తెలిసికొనియు ట్రోజనులుముందుపొందిన ధైర్యమును

బోఁగొట్టుకొని వెన్నిచ్చి పాఱఁజొచ్చిరి. ఎకిలీసు చెప్పినచొప్పున నప్పురుషుఁడు తప్పుకొని వెనుకకు రావలసినదేగాని కొండపైనుండి త్రోయఁబడిన శిలనాఁపుట యెంతకష్టమో యట్లె పెల్లెగసిన సాహసముతో నున్న వీని నాఁపుట దుర్ఘటంబయ్యె. అంతకంతకు వానిదురాశ మితిమీఱి నాఁడే వారి కోటజయించి పేరుఁబొందవలెనను నంతతీవ్రముగా నుండెను.

దురాశ దుఃఖమునకుఁ జేటు. అట్లతఁడు మృత్యుంజయుని మాడ్కి నిలిచియుండ ట్రోజనుల కాప్తుఁడై వారిపక్షమున కయ్యమొనరించుచున్న అపోలోయను దేవుఁడు వెనుకనుండి యేమరుపాటున వచ్చి పెట్రోక్లసు తెక్కలమధ్య నొకపెద్దగుద్దు గుద్దెను. దానితో వానికనులు చీఁకట్లు గ్రమ్మెను. అప్పుడతని నాప్రక్కనున్న ట్రోజనుఁడొకఁడు ధైర్యముతోఁ బొడువఁబోవుచుండ పెట్రోక్లసు తప్పించుకొనుచుండ హెక్టారు వచ్చి ప్రాణమాత్రావశిష్టునిఁ జేసెను. అంతటితో నూరకుండక తవకసిడీఱి 'పగిమదాంధ! నీవంట రామా కోటపైఁబడి మాదుర్గంబుఁ బట్టచ్చెడిపోటరివి? నీవుగ్రద్దలకును రామబంధులకును తిండివావుగాక,, యనెను. " నీవుమాత్రము సంతసింపకుము. నేఁడేపో నీవు ఎకిలీసుపాలఁబడకపోవని యతఁడు ప్రత్యుత్తరమ్చెను. ఆపలుకులఁ జెప్పి యతఁడు వీరస్వర్గమునకుఁ బోయె వానికి ఎకిలీసిచ్చినజోడు హెక్టారు ధరించెను.

పిమ్మట పెట్రోక్లసుశవమునకై జగడమారంభమయ్యెను. గ్రీకులు ట్రోయినిఁ బట్టుకొను యత్నమును మాని, పగతురచే జిక్కనున్న వాని శవమును బొంది దానిఁ దగుమర్యాదలతో దహనము చేయనుండిరి. ట్రోజనులు వానిని జయజ్ఞాపకసూచకముగఁ బొందయత్నించుచుండిరి. పెనుకువలోఁ బీనుఁగునిటునటు వీరువారీడ్వఁజొచ్చిరి. పీనుఁగునకై పోరు బవరానఁ బెక్కు పీనుగుల కుప్పలు బయలుదేఱెను. తుదకు గ్రీకులాశవమును లాగుకొని మగుడఁ బ్రత్యర్థులఁ దీసికొననీయకుండఁగా పాఱుటకై ఎజాక్సు మెనిలాసులఁ గావలియుంచి క్రిన్నన ఎకిలీసునకీ వార్తఁ దెలుప నొకనిఁ బంపిరి.

అతఁడీవార్తవిన్నవెంటనే మూర్ఛిల్లి కొంతసేపటికిఁ దెప్పిరిల్లి నేస్తకానికై యెలుగెత్తి బాలునికైనడి యేడ్చి విచారించినలాభము లేదని తెలిసికొని యట్టిసంగాతిని సంహరించినవానిని వానికిఁ దోడుఁబంప నిశ్చయించుకొని బాణంబులనైనఁ బుచ్చుకొనక మనోవేగంబుతో యుద్ధసీమకుఁ బోయెను. పోవుచు దానఱచిన యఱపులయులివువిని ఎకిలీసు గొంతుకవానవాలుపట్టి ఇఁకఁగళేబరంబును దాఁచు పొందుట దుర్లభమని యూరకుండిరి.

XI

ఎకిలీసుకవచంబు హెక్టారు తీసికొని యుండుటచేతఁ దీటుసుకమ్మరిదేవుఁడైన "హెఫెయిస్టసును" యాచించి పూర్వ

పుదానికన్న దృఢమైనకవచంబుఁ బడసి సుతునికిచ్చెను. ఎగమమ్నాను, చేసినతప్పు క్షమింపఁగోరుకొనుచు, గొప్పబహుమతులను బంపిన ఎకిలీసు పుచ్చుకొనలేదు. ప్రాణముకన్న ఘనముగఁ జూచుకొనఁబడుచున్న మిత్రునిఁజంపినవానిపైఁ బగదీర్చుకొనుదనుక నతఁడు నిద్రాహారములను మానివేసెను.

ట్రోజనులు కోట కావలఁ జాలకాల మున్నతరువాత నొకఁడు, ఎకిలీసువచ్చుటచే జయముఁమాటయటుంచి తమతమ జీవంబుల నిలుపుకొనఁ గోటలోనికిఁ బోవుటయే యుచితమనెను. ఐన నెన్నఁడు భీతిఁజెందని హెక్టారు ఎకిలీసుజనకుఁడు మనుష్యమాత్రుఁడనియు, దానంజేసి యతఁడును జరామరణములకు లొంగవలయుననియు నెంచి బయటనే యుద్ధముజరగించెను.

గ్రీకువీరులింకను గాయములచే బాధితులై రణరంగమునందు బాగుగ నిలువలేకపోయినను వారికొఱత ఎకిలీసు తీర్చెను.

హెక్టారు సైనికనికాయంబును ప్రోత్సాహపెట్టుటచేఁ గొంతవఱకు ట్రోజనులు వానిదాడికినిలిచిరి. కాలమతిక్రమించినకొలంది వానిశౌర్య మినుమడించి కోదండపాండిత్య మతిశయిల్లి నేత్రంబులనుండి విస్ఫులింగములుప్రసరించుటం జేసి ట్రోజనుల దళము వైళంబ పురముఁదారిఁబట్టెను. తమవారు పలాయితులై వచ్చుచుండుటఁగాంచి వెంటనే పురవాసులు కో

టద్వారములు తెఱచిరి. తమవారినే లోనికి రానిచ్చి యన్యుల రానీయకుండ వారు యత్నించిరి. కాని వారికి అపోలో సాయము రాకున్న ఎకిలీసుకూడఁ గోటలోనికేగలవలసినవాఁడే; ఆదేవతయొకట్రోజనురూపముతో వానియెదుట నిలిచెను. ఎదుటనిలిచెగదాయని ఎకిలీసు వానిఁజంప నుద్యమింప వాఁడొంగ ట్రోజనుఁడు కాళ్లసత్తువఁ జూపించెను. ఆకోచనుబట్ట గ్రీకువెనుకఁదఱుముచుండెను. అట్లు కొంతదూర మేగినవెన్క అపోలోమాయమైపోయెను.

హెక్టారొక్కఁడుతప్ప ట్రోజనులందఱు లోనికిఁబోయిరి. పందయై పాఱిపోయి మరుగన డాగుకొననాయని సిగ్గుచేఁ గొంత, ఒక్కయెకిలీసుకుఁ దీసిపోనువాయన్న ధైర్యముతోఁ గొంత పీడింపఁబడి యతఁడు బయటనేనిలిచెను. వానిమాతాపితలు "రమ్మునాయనా! లోనికిరమ్ము. ర"మ్మని యఱచిరి; బతిమాలిరి; పెంకిపట్టువలదనిరి; కాని వారిమాటలు లక్ష్యపెట్టఁడాయె. ఇంతలోఁ గణకణమనిమండు చింతనిప్పుల కైవడినున్న కన్నులతో, పోయెగదా నన్ను మాయఁజేసి యద్దురాత్ముండని విలపించుచున్న మనంబుతో 'ఇదె వాని కలసికొనవలయు"నని చెప్పి హరిణంబుకన్న మిన్నగా వచ్చుచున్న గమనంబుతో ఎకిలీసు రా, హెక్టారు భయకంపితుఁడై చేయుటకేమియుఁ దోఁపక గబగబ బరుగిడుటంజూచి గ్రీకువీరుఁడు వాని వెంబడించెను. ఎంతపరుగెత్తినను ఎకిలీసు విడువఁడాయెను. ము

మ్మూరు వారున్నగరముచుట్టును బరుగెత్తిరి. పిమ్మట నాల్గవ సారికూడ బరుగెత్తిన లాభము లేదని హెక్టారాగి ఎకిలీసు సమీపించినతోడనే "వీరవరా! మనము పోట్లాడుదము. నే గెలుచుచో నీకవచంబునే స్వీకరించి నీశవమును గ్రీకులకిచ్చెదను. నీచేతిలోనే మడియుచో నీవటులనే చేయనంగీకరింతువా?" యనసింహము నరునితో సంధిఁగావించుకొనునా? తోడేలు గొఱ్ఱెలతో స్నేహమపేక్షించునా? నేను నీకుగర్భశత్రునివంటివాఁడ. నాకసిదీర నిన్నేమైనను జేసెదను. నామిత్రునిఁ జంపి, వాని కళేబరంబుఁబట్టి భంగపఱుపఁ జూచిన నిన్నూరక పోవనిత్తునా? కాచికొ"మ్మని ఎకిలీసు జబాబిచ్చెను. అట్లంతం డొకవైపునఁ జెప్పుచుండి బల్లెంబుతీసి చేతికొలఁది హెక్టారుపై విసరెను. హెక్టారదిగాంచి యొకప్రక్కకుఁ దప్పుకొనుటచే నాబల్లెము నేలంగ్రుచ్చుకొని పోయెను. వెంటనే హెక్టారు తనయీటెతో ఎకిలీసుడాలుం గొట్టెను. కాని,యది ఫలకమునకైన హానియొనరింపఁ జాలదయ్యె. అదిగాంచి నెలకట్టువిడిచి యొరనుండి ఖడ్గంబుఁదీసి ఎకిలీసుపైఁబడెను. ఎకిలీసు హెక్టారునకు కవచంబుతోఁ గప్పఁబడియుండనిభాగమేదైన నున్నదేమోయని పరీక్షించిపరీక్షించి తుదకుఁగంఠముకడఁ దనకట్టిభాగము కాన్పింప బల్లెముతో హెక్టారుకంఠమును బొడిచెను. హెక్టారు చావుబ్రతుకులతోఁ గ్రిందఁబడిపోవ "నామిత్రునిఁ జంపి ధరపైఁ గరంబు సుఖంబుండ నెంచితివిగా క్రూరాత్మా! నీ

రాచశవము కుక్కలకు, నక్కలకు, రాబందులకు మేత యగుఁగాక!" యని ఎకిలీసనెను. అదివిని యతఁడు తల్లిదండ్రులవద్ద వలసినంతసొమ్ము స్వీకరించి తన్ను వారికర్పింప నెంతయుఁ బ్రార్థించెను. మిత్రునిచావు దాపరించిననాటఁగోలె వానిహృదయము శిలయైయుండెను కాన నతడందుల కొప్పుకొనలేదు. అదిచూచి "ఎకిలీస్! నీది రాతిగుండె. నీవుమాత్రము దాటిపోవలేదు. నీవు పేరిస్ బాణంబుచే హతుండౌ నాఁడు నన్నుమాత్రము జ్ఞప్తియుంచుకొను"మని హెక్టారు పలికెను. "పేరిస్‌చే మరణంబైన నగుఁగాక. దానికైనిరీక్షించుచుంటి" యని ఎకిలీసు మారుపలికెను. ప్రియాము ప్రథమపుత్రుఁడైన హెక్టారుపరలోకవాసుఁ డాయెను.

గ్రీకులందఱు శవముచుట్టునుఁ జేరి యెవరికివారు తృప్తిదీరఁ దమతమయీటెలతో నొక్కొక్క పోటుఁబొడిచి పోవుచుండిరి. ఎకిలీసునకింకను గోపముశాంతింపక తనసూడు బూర్తిగాఁ దీర్చుకొన నాశూరుని శవమును ద్రాళ్లతోఁ దనగుఱ్ఱమునకుఁ గట్టి యాపైనశ్వము నెక్కి యిటునటుఁ ద్రిప్పెను. అట్లుకొంతదనుకనీడ్చి తదుపరి పెట్రోక్లసు శవముకడకేగి దానిచుట్టును ముమ్మారు పీనుఁగునీడ్చెను. ఇట్టి కానిపనులెన్నియో ఎకిలీసుగావించెను.

తరువాత ఎకిలీసు పెట్రోక్లసుశవమును గొప్పమర్యా

దలతో దహనముఁజేసి యాపైఁజనిపోయిన వారిజ్ఞాపకార్థమై కొన్నియాటల నాడించి బహుమతులొసంగెను.

XII

తమలో నెల్ల శూరశిఖాగ్రగణ్యుఁ డగుటయే గాక యొడయని ప్రథమపుత్త్రుఁడునౌటచే జనులాతని మరణవార్తను విని యెంతవిలపింతురో వేఱె చెప్పనక్కఱలేదు. వీనికై జనులేవిధంబుల దుఃఖించుచుండఁ గదుపాఱఁగన్న తల్లిదండ్రులెంతవిలపింతురో, గదా! తమ్ములెంత చింతింతురో, యక్కసెల్లెండ్రెంతగుందుదురో, తండ్రి తనయుని చావునకు రేయింబగళ్లు నిద్రాహారంబులు మాని నేలం బొరలాడుచుండెను. "హెక్టార్! హెక్టార్" అను నామమే తప్ప మఱియెద్దియునుచ్చరింపఁ డయ్యెను. ఇట్లు పదిరెండు దినసంబు లేగినవెనుక నిర్జరులు వానిపై జాలిఁబొంది తనకుమారుని శవమునుఁ బొంద ఎకిలీసు దరికేగ ప్రార్థింపుమని తలంపు బుట్టించిరి.

ప్రియాము తగు ధనంబు వెంటఁబెట్టుకొని "హెర్మి"సను దైవసహాయమువలన ఎకిలీసుచెంతకు వెళ్ళెను. వెళ్లి "ఓదయామయా! కరుణించి నాతండ్రిని నాకు దయచేయుము. నా నందనునిదయచేసి కావలసినంత ధనంబు బొందుము. సమీపంబున లేకుండుటచే నీకై నీతండ్రి యెంతవిలపించుచుండునో యంతకన్న నేనుమదుంగులు నాకొమరులు పెక్కండ్రు పోవుటచే నేడ్చుచుంటిని. అందులో నెవ్వానిచేతులు మీఁదు

గా నేనెగిరి పోఁదలంచుచుంటినో, యెవ్వాని మూపున నిఁక రాజ్యభారమంతయుఁ బెట్టనెంచియుంటినో. యెవ్వానిబాహుబల పరాక్రమంబులఁ జూచి యుప్పొంగుచుంటినో, యట్టినా సుతుఁడు—నన్నుఁగన్న తండ్రి—నాముద్దులబుడుత—నా హెక్టారు—నన్ను.—నన్ను—విడనాడిపోవ నామనసెట్టులుండునో విచారింపుఁడు! స్వామీ! ముసలివాఁడను. కడసారియైనఁ జూడనీయరా?—హా! నాయనా! నాచావు నీవుచూచెదవనుకొంటినేగాని—అయ్యో! కుమారా! నాకన్నులముందు క్షణములో నెగిరిపోదువని యెఱుఁగనైతినిసుమీ!" అని యనేకవిధంబుల విలపించు ముసలివాని మొఱ్ఱల నాలించి ఎకిలీసు మనసుకరఁగి "సరే. నీకోర్కె చెల్లింతును. ఇటనుండు" మని లోనికేగెను. ప్రియాము తెచ్చిన సొమ్ము పుచ్చుకొని శవమును తండ్రికిచ్చివేసెను. తిరిగి హెర్మిసు సహాయమున ప్రియాము సురక్షితముగాఁ దనకోటఁ జేరెను.

అట దహనసంస్కారములు చేయుటకు ట్రోజనులకుఁ బదిరెండుదినములు పట్టెను. అంతకాలము ఎకిలీసు యుద్ధము నాపుచేసెను.

XIII

తిరిగి సమర మారంభమాయెను. ఎకిలీసుచేతిలోఁజేరుగాంచిన ట్రోజనువీరులు పెక్కండ్రు మడిసిరి. కాని యతఁడు పేరిసు బాణమునకు లొంగి సగముచచ్చెను. అప్పటికిని వి

డువక బొందిలో జీవమున్నంతవఱకు రణరంగమున నిలిచి యాకస్మికంబుగాఁ బ్రాణములువిడిచెను. ట్రోజనులు వీనికవచంబుఁ దీసికొని హెక్టారు నీతఁడుఁగొల్లి యీడ్చినభంగి నీడ్వఁదలంచిరి కాని గ్రీకులు పెద్దయుద్ధముఁ జేసి శవమునుఁ బొందిరి.

ఎకిలీసుమరణము గ్రీకులకొక పెనుబాధకమయ్యెను. అతనిమాత "తీటుసు"హారని చాలదినము లేడ్చెను. గ్రీకులచింతఁ జెప్పతగముగాదు. ఎంతవిచారించినఁ బోయినవాఁడు తిరిగిరాఁడని శోకమునుదిగమ్రింగి వానిని పెట్రోక్లసును దహనముచేసిన ప్రక్కనే దహనముఁ జేసిరి. వెనుకజరగవలసిన మర్యాదలన్నియు జరగెను.

తీటుసు తనసుతుని కవచమును ఎగమమ్నానున కిచ్చి దానిధరింపఁదగినవాని కిమ్మనెను. అపుడుగ్రీకులందఱు సభఁదీర్చి బాహుబలంబున ఎజాక్సునకుఁ దీసికొని పోయినను, బాహుబలంబునకుఁదోడు బుద్ధిబలం బెక్కుడు గల్గిన యులిసిసున కా కవచంబు నిచ్చిరి.

ఇట్లుగావించుట తన్ను నిందపఱచుటయని ఎజాక్సుభావించి గ్రీకులకృతఘ్నతఁ దలపోసి తనమత్సరంబుఁ దీర్చుకొన నదనునకై వేచియుండెను. అందఱును నిద్రించు చున్నసమయంబుఁ గనిపెట్టి తన్ను వారు నిందకుఁ బాత్రునిఁజేసినమాట దలంచుకొని కుపితుఁడై వారిగుడారంబుల నంటించి గ్రీకుల నందఱినిఁ జంపుటయుచితమో, వీరులమని విఱ్ఱవీగి సభఁదీర్చి

తన్ను సామాన్యునిగఁ దృణీకరించిన వారిఁ జెఁగనఱకుట యుచితమోయని విచారించుచుండెను. ఇట్లు మనమునఁ దర్కించి యందఱనుఁ జంపుట న్యాయముగాదని సభదీర్చినవారినే జంప నిశ్చయించి శత్రులనిభావించిన గ్రీకుల యుసురులఁబోసికొన జెంగునలేచెను. కాని వీరులనందఱిని ఎతీని" కాపాడుచుండుటచే నామెవానికన్నులఁ గప్పి గొఱ్ఱెలమందకుఁ దోడ్కొనిపోయెను. అట నతఁడు వానిని గ్రీకులనియెంచి "వీఁడు ఎగమమ్నాను; వీఁడు మెనిరాసు; వీఁడు నెస్టారు; వీఁడు డయోమిడస్" అని చెప్పుచుఁ గసిదీర వానిని దన కరవాలమునకు బలియిచ్చెను. మఱియు వేఱొండు క్రొవ్విన గొఱ్ఱెందిలకించి "ఇదిగో, ఇదిగో వీఁడె యులిసిసు" అనిచెప్పి, తిట్టరానితిట్లుతిట్టి, చేయరానిపనులఁజేసి, దానిని జంపెను. అటుపిమ్మట కోపము శాంతించుకొని తనగుడారముఁజేరి హాయిగా నత్తమిల్లెను.

తరువాత లేచిచూచునప్పటికిఁ దానుజంపినది గొఱంగసి గొఱ్ఱెలనేగాని శత్రువులఁగాదని తెలిసికొని చాలసిగ్గుపడెను. తానుచేసిన యకార్యమునకై యెందఱెన్నివిధముల దూషింతురోయని వగచుచు హెక్టారు మున్ను తనకిచ్చిన ఖడ్గంబుఁదీసి పిడివైపు లోతునఁబాతి దానిపైఁబడి నిర్దయముగ నాత్మహత్యఁ గావించుకొనియెను.

వీనిమరణము గ్రీకులకు విచారము దెప్పింపకపోలేదు. యులిసిసుకూడఁ దనకైగదా యట్టిశూరుఁడు నిష్కారణము

గాఁబోవునని చెప్పి విచారించి యెవ్వరైన వానిం బ్రతికింపఁగ ల్గినచో తనకవచంబు నతని కిచ్చెదననెను.

XIV

గ్రీకులదళము చాలవఱకు క్షీణించెను. ఎవరినిజూచుకొనివారుగుండెనిబ్బరముతో నుండిరో యట్టిఎకిలీసు, ఎజాక్సులొకని వెనుకనొకరు స్వల్పకాలంబులోనె నాకలోకంబున కేగిరి. ఇట్టిపెనుముప్పునందు గ్రీకులకేమియుఁ దోఁచక తమసాయమున్నకై "స్కైరాసు"లో బాలుఁడని విడువఁబడిన ఎకిలీసు కొడుకు "నియొప్టామస్" ఇప్పటికి జవ్వనముఁగల వాఁడై యుండునని వానిందోడ్కొనిరా యులిసిసు, డయోమిడసుల నియమించిరి. తల్లికనిష్టముగనున్నను,దనయుత్సాహము కొలఁది మాతమాట నిర్లక్ష్యముచేసి, వారివెంట నతఁడు వచ్చెను. యులిసిసు వానితండ్రి యాయుధమువానికొసంగెను. అతఁడు రణరంగమునఁ దండ్రికిఁ దీసిపోవనివాఁడని వెంటనే పేరుగాంచెను.ట్రోజనులు ఎకిలీసున కెంతజడిసిరో వాని కొమరునకు నంత జడియవలసి వచ్చెను.

ఇప్పుడు గ్రీకుల కింకొకవీరుఁడు గూడసాయమయ్యెను. చాలకాలముక్రిందట గ్రీకులుట్రోయికిఁబోవఁబ్రయాణమైనపుడు వారొక ద్వీపములో దిగి దేవతలకు బలులనిచ్చిరి. అప్పుడాకస్మికంబుగా బలిపీఠముక్రిందినుండి యొకయురగమేతెంచి "ఫిలోక్టిటసను శూరునిపాదముఁ గఱచెను. వెంటనే యాతఁడు బాధను సహింపలేక గోలుగోలున నేడ్వసాగెను. ఆగాయమునుండి భరింప నలవిగాని దుర్వాసనవ్యాపించెను. ఇట్టి స్థితిలో నర్పించిన బలులను దేవతలు స్వీకరింపరుగాన "ఫిలోక్టిటసు" నిద్రించుచున్నసమయాన యులిసిసుడయోమిడసులు వానిని "లెమ్నా" సను ద్వీపమునకుఁ, దోడ్కొనిపోయియొక గుహలో విడిచిరి. విడుచునపుడు వానిప్రక్క నమ్ములపొదిని, నమ్ములను నాహారమునుంచిరి. కన్నులుతెఱచిచూడఁగాఁ దన స్నేహితులుగాని సైనికులుగాని వీక్షణగోచరులు గాకుండుటచే "ఫీలోక్టిటసు" వారిని దిట్టిశపించెను. గాయముచేఁ దాను నడువలేక ప్రాఁకుకొంచు నాద్వీపవాసులకడ కేగనెంచెనుగాని యదియసాధ్యమౌట నూరకుండెను. పుండు బాధపెట్టుచుండ నాకలిపీకుచుండఁ గాళ్ళు నడవనీయకుండ నుండుటచే తప్పని విధియై ప్రాఁకుకొంచుఁబోయి మృగముల బాణహతిం గూల్చి యెండినయాకులఁదెచ్చుకొని మాంసము కాల్చుకొని పొట్టనింపుకొనుచుండెను.

ఇట్లతఁడంతకాలముగడపెను. ఇట గ్రీకులు తమ గురువును జ్యోతిష్కుఁడునైన కాల్కసును యుద్ధమును గూర్చి యడుగఁగా "ఫిలొక్టిటసు" వచ్చి సాయముఁ జేసినగాని గ్రీకులు ట్రోయిని బట్టలేరని నుడివెను. ఆవీరునివద్ద "హిరక్లసు" చే నొసంగఁబడిన ప్రశస్తజాతిబాణములుండెను, అవియొక విధ

మైన విషములోఁ ముంపఁబడుటచే నేమాత్రము శరీరమును గీచుకొనిపోయినను మానిసిబ్రతుకుట కలలోనివార్త.

వాని మగుడఁ దీసికొనిరా యులిసిసు డయోమిడసులు విచ్చేరి. ఎచ్చోటఁ దాము మున్నొకకాలంబున విడిసిరో యచ్చోటనే మలినదేహంబుతోఁ గడుఁగృశించిన యంగంబుతో, జీర్ణించినయంబరములతో జడకట్టుకొన్న కురులతో నావీరుఁడు భూగర్భరత్నమువోలె, నాగుహాలో నుండెను. తనకు వారుచేసిన ద్రోహమునకై రాక బింకముఁ జూపింపవలసినదే గాని చిరకాలమునుండి వేఱొండుమానవుని రూపుఁ జూచి యెఱుంగక మాట విని యెఱుంగకయుండుటచేత మిగులసంతోషముతో వారివెంటఁ బో సమ్మతించెను. వారు వానిని దమయోడలో నెక్కించుకొనిరి. ఇంకను వానిబాధ తగ్గలేదు; కాని ట్రోయిలో దిగిన యాక్షణమే బాధ మాయమైపోయెను.

XV

ఇప్పటినుండి పిలాక్టిటసు యుద్ధసీమనిలిచి లెక్కలేకుండ వైరులఁ గూల్చుచుండెను. గ్రీకులలో నితఁడును, ట్రోజనులలో పేరిసును అరున్నలైరి. అందుచేత శీఘ్రంబుననే యిరువురు డీకొనిరి. "ఇంత ప్రజాక్షయమునకు నీవ కారకుఁడవు; కాన దానిఫలం బిప్పుడే యనుభవింతువు గాక" యని చెప్పుచు పిలాక్టిసు పేరిసుపై నొక బాణమువిడిచెను. అది వాని చేతికి మాత్రము హాని నొనర్చెను, పేరిసు తనయమ్ముఁదీసి

సూటిఁజూచునంతలో గ్రీకు వాని నింకొకచోటఁ గొట్టెను. మొదలునరికిన తరువుకైవడి పేరిసు తన ప్రక్క సైనికులపైఁ బడెను. వారు వానిని వెంటనే పురంబునకుఁ దీసికొనిపోయిరి.

ఘనతకెక్కిన వైద్యులు పెక్కండ్రువచ్చి గాయము మాన్పఁజూచిరిగాని వారితరముగాదయ్యెను; వెడాపర్వతప్రాంతంబుల నొక్క కాంతాలలామ వసించి యుండె. ఆమె గాయము మాన్పగలదని యతఁడటకు వేంచేసెను. ఆమెపేరు ఎనోని. ఆమె పేరిసు మొదటిభార్య. హెలెను తన్ను మరిగినచ్చిననాఁడె యామెపైఁగల వలపుచే నీమెపైఁగల యసహనముచే ముందువెనుకలాలోచింపక బంధువులేమందురో యని విచారింపక లలనామణి యెంతగుందునో యని చింతింపక, నిర్దయుఁడై పెండ్లినాఁడు పట్టినశపథంబు మీఱి ఎనోనిని వెడలఁగొట్టెను. పేరిసు మున్నెంతప్రేమతోఁ బ్రేమించినను, పరకాంతపై మక్కువ మిక్కుటమాటఁ దన్ను ద్యజింప నామె తల్లిదండ్రుల కడకు విచారగ్రస్తయై వెడలెను.

ఇపుడు నిజభార్యపయిఁ బ్రేమ పొంగివచ్చెను. వచ్చిన నేమిలాభము? పాపము; తనతప్పు మన్నించుననుకొనెను. తన్నిప్పుడు రక్షించుననుకొనెను. అట్లనుకొని యామె పాదంబులపైఁబడి దయఁజూపుమని తద్దయుఁ బ్రార్థించెను; కాని యామె వానిపైఁ గోపముతోఁ జూడ్కులఁ బ్రసరింపఁజేసి

"నీవు చేసిన కార్యమునకై నిన్ను ముక్కలు ముక్కలు గ్రిందఁ జే యఁగలదాననైతినేని చేసితీరుదును. పరకాంతను దెచ్చుటయే తప్పు, సిగ్గు బిడియంబు లేవంక లేకఁ డెంకికే తెచ్చుట మఱొక్క తప్పు. ఆపైఁ గులకాంతను వెడల నడపుట మహాఘోరము. నన్నింత బాధపెట్టి నన్నింత కాలమొల్లక కండకావరంబున నన్ను గాసివెట్టిన నీపై నాకు జాలియా! కరుణాకటాక్షవీక్షణంబులఁ జూపుమని వేఁడవచ్చితివా? పొమ్ము. పొమ్మని నన్నంతఃపురంబున నుండి గెంటివేసియు నామోముఁ జూడ నీకు వాంఛ గల్గినను, నాకు వాంఛయుండు ననుకొంటివా? ననుపుకాండ్రకెప్పుడు వినాశకాలమిట్టులే యుండునని యెఱుంగవా? నన్ను కాదని నీవెన్నఁడన్యసతిని దెచ్చితివో యప్పుడే నేను నీకు భార్యను గాను; నీవు నాకు భర్తవు కావు. నీవన్యపురుషుఁడవు. నీతోడ మాటాడరాదు. ఇఁక నడువుము" అని మోముఁజూడక లేచిపోయెను.

పేరిసు తిరిగి పురంబునకేగుచుండ వెడాగుబ్బలికడనే బాధవృద్ధియై తాను తొల్లి గొఱ్ఱెలఁ గాచుచుఁ గాలముఁ గడపుచుండ మువ్వురు దేవతలు వచ్చి యచ్చోటఁ దన్నుఁ గలిసికొని తమలోనందకత్తె యెవతెయో తెలుపుమని యడిగిరో యచ్చోటనే ప్రాణముల విడిచెను.

అచ్చటి గొల్లలిదివఱకుఁగల ప్రేమచే వానిందహనమొనర్చుచుండిరి. ఆయగ్నిజ్వాలను యెనోని కాంచి యదియే

మని యడుగఁగా గొల్లలు పేరిసు దహనమనిరి. తత్క్షణంబ తన తొల్లింటి బాంధవంబు జ్ఞప్తికి రా దుఃఖితయై విరహముతోఁ గడపిన కాలము మఱచి జననీజనకులు నివారించుచుండ నెవరికిఁ జెప్పక ధవుని చితికడకేగి మేలిముసుంగుఁ దీసి తాఁజూపిన క్రూరబుద్ధికి విలపించుచు నాజ్వాలలలోఁ బడి పేరిసుతో దహనమయ్యెను.

ఇన్నాళ్లకుఁ బగతుర గెలుతుమన్న యాశ ట్రోజనులకు నశించె. కావున వారు దుర్గంబుఁ బ్రవేశించి కాపాడుకొనయత్నించిరి. అట్లు వారు చేయుటచే నుభయపక్షములవారు నొక్కస్థితినే యుండిరి. గ్రీకులెంతయత్నించినను ట్రోజనులు పైకి రారైరి. పైవారిని లోనికి రానీక రక్షించుకొనుచుండిరి. ఇది యిట్లు జరుగుచుండఁగా కాల్కసు తాఁ జూచిన యొకసంగతి గ్రీకులకుఁ దెలియఁజేసెను.

"ఒక డేగ పావురమొకదానిని దఱుముచుండెను. ఇఁక మీఁదఁబడనున్న సమయంబునఁ గపోతమొక కొండగుహలోనికేగెను. డేగ వెళ్ళుటకు వీలులేక యొక వృక్షముపైకిఁబోయి యాకులనడుమ దాగుకొనెను. కొంతకాలమైన వెనుక గుహనుండి యాపక్షి వచ్చెను. వచ్చినవెంటనే శ్యేనము నగమునుండి రివ్వున వచ్చి దానిని జంపి భక్షించెను."

ఈసంగతిని గుఱించి యులిసిసెల్లప్పుడు నాలోచించుచుండెను. తుదకతనికొక యుపాయము తట్టెను. అది తనతో

డివారలకుఁ దెలుపఁగా నందఱు సమ్మతించిరిగాని నియొప్టాలిమసు, పిలొక్టిటసులు జిత్తుచే శాత్రవుల సాధింపఁగడంగుట తగదని యొప్పుకొనరైరి. అంతయులిసీసు "నీజనకునంతవానికే పురంబుఁ బట్టశక్యము కాదయ్యె. మనప్రయత్నము లన్నియు నిష్ఫలంబులయ్యె. కావున నేదియో యొకమాయోపాయంబున వారి గెలువవలయు" నని చెప్ప వారందులకు సమ్మతించిరి.

"ఇపియస్" అనునొకగ్రీకుశిల్పి మాత్రికులశోఁజిత్రముగా నొకపెద్దగుఱ్ఱమునుత యారుచేసి యందు వఁబదిమంది పట్టునంతస్థలమును, దానిపొట్టయడుగున నొకచిన్నతలుపునుంచి లోనుండి తెఱచుటకు వీలుచేసెను. గుఱ్ఱము సిద్ధమైనవెనుక గ్రీకువీరశిఖామణులు దానిలోనికి నిచ్చెనసాయమువలన నెక్కిరి. ఇపియసందఱికంటెఁ జివరనుఁబోయి తరువాత నిచ్చెనఁ గూడ లోనికిఁదీసి తలుపుమూసెను.

మిగిలినగ్రీకులు సముద్రతీరమునకేగి తమయోడలనెక్కి ట్రాయివిడిచిపోవువారివలెనే సిద్ధమైరి. తమగుడారంబులన్నిటిఁ దగులఁబెట్టిరి. ఇది గాంచి శాత్రవులు గ్రీకునకుఁ బోవుచుండిరనియే ట్రాజనులెంచిరి. గ్రీకులు ట్రాయివిడిచి "టెనిడాస్" అను ద్వీపంబునకేగి వారికిఁగనఁబడకుండ మఱుఁగుననుండిరి.

రాత్రియంతయు ట్రాజనులు గ్రీకుల గమనము పరీక్షించి యుదయమునఁ దమకోటవిడి వారు మొదలదిగిన స్థల

మునకు యుద్ధసన్నాహముతోనే వచ్చిరి. ఇదియంతయు మనపై హఠాత్తుగఁబడ నెంచిన మోసమోయని కొంతవఱకనుకొనిరిగాని నిజముకనుఁగొనలేకపోయిరి. తుదకు వారు కఱ్ఱగుఱ్ఱమును జూచియాశ్చర్యమొంది దానినేమిచేయుటకు దోఁచక పలువురు పలువిధంబులఁ జెప్పుకొనుచు నచ్చట నిల్చినసైననను నొక గ్రీకును బట్టుకొనిరి. వీఁడుయులిసిసు చెప్పినప్రకారము ట్రోజనులమోసపుచ్చుటకై పొదలచాటుననుండి తన్నుఁ గనిపెట్టి వారివైపు తొంగితొంగిజూచెను. వానినిదమరాజుముందు నిలుపనతఁడు గ్రీకులెందుఁబోయిరో యాగుఱ్ఱమెందులకుఁగట్టఁబడెనో దెల్పుమనియడిగెను.

ముందు వాఁడు నోరు మెదల్పఁడయ్యెను. తుదకువారు బలవంతము పెట్టుటచే నేదియో రహస్యమును వెల్లడిఁ జేయువానివలె నిట్లు చెప్పెను. 'మావారిరహస్యములఁ దెలియఁజేయుట చాలకానిపని. అట్లుచేయుటనీచము. ఐనను వారునాకుఁ జేయఁదలంచిన క్రూరకార్యంబునకై వారిరహస్యములు దెలుపుట నీచముకాదు. తమదేశవాసినని తలఁపక తనుమిత్రుండనని యెంచక, సురక్షితంబుగఁ దాము గ్రీకుచేరుటకై సముద్రదేవునకునన్ను బలినీయఁజూచిరి. కాని దైవవశంబున నేను కట్లు తెంపుకొని యాకుంజములచాటున నుంటిని. వారు బవరముచేయలేక విసిగి తమదేశంబునకేగిరి. తమప్రయాణమునకెట్టిభంగమునుగలుగనీయకుండుటకై ఎతీనీకిఁ గృతజ్ఞతాసూచకంబుగ నీగుఱ్ఱ

ము కట్టఁబడెను. దానిని బయటనుంచుచో మీకు చాలనష్టము, వంశనాశనమునగుననియు లోనికిఁ దీసికొనిపోయిన గొప్పపదవియు విస్తీర్ణమైన రాజ్యమును సంభవించుననియు మామతగురువు కాల్కాసు చెప్పెను."

ఇట్లు సైనను చెప్పఁగా వాని పల్కులెంతదనుక విశ్వసనీయములోయని వారిలో భిన్నాభిప్రాయములుకలిగెను. కొందఱు బల్లెంబులతోఁ దానిని బొడువవలెననిరి. కొందఱు దానినిఁబగులఁగొట్టవలయుననిరి. కాని చాలమంది పురంబునకుఁ దీసికొనిపోవలెననిరి. అందుచే దానిమెడచుట్టును, కాళ్లచుట్టును, పొట్టచుట్టును, త్రాళ్లగట్టికుచు గుఱ్ఱమునీడ్చుకొనిపోయిరి. దుర్గద్వారము దీనికంటె పొట్టిదాటచే ద్వారమువలన నీఁకనేమిలాభమని ద్వారముకొట్టివేసి లోనికిఁదీసికొనిపోవుచుండిరి. అప్పుడు ఎపోలో ప్రేరేపణమువలన ప్రియాము కూఁతురు 'కసాండ్రి" వచ్చి " మీరీగుఱ్ఱమును దెచ్చుట మీ ముప్పునకేమూల" మని చెప్పెను; గాని యామెపిచ్చిదనియా నుడువులు వినరైరి.

ఇంతకాలమునకు యుద్ధమంతమయ్యెననియును,విరోధులు తమదాడికినోర్వలేక గ్రీకునకు పోయిరనియును ట్రోజనులు సంతోషితాత్ములై పండుగవలె నాఁడు పిండివంటలతో నాటపాటలతో మద్యపానములతోఁ గాలముఁ గడపి హాయిగ రేయిఁ బన్నుండిరి

సైనను వారికిఁ బ్రాణసఖుఁడై వారియుత్సాహమునందుఁ గొంతభాగము బంచుకొనెను. వీరు నిద్రించుచుండఁగా నాతఁడొకకొండనెక్కి యొక్క కాఁగడంబట్టుకొనెను. వెంటనే గ్రీకులు టెనిడాసుద్వీపమునుండి బయలుదేఱవచ్చిరి.తరువాతనతఁడు గుఱ్ఱమును సమీపించి దానిగర్భవాసులఁ బిలిచెను. అంత వారు లోననుండి తలుపుతీసి నిచ్చెన దించిగబగబబయటకు వచ్చిరి.

శీఘ్రమే వారు పురవీథులఁజొచ్చి యఱచుచుఁ బోయి నిద్రించుచున్న ట్రోజనులఁ జంపిరి. మెనిలానన్నవో హెలెను కడకేగి యామెను సురక్షితంబుగా నొకచోటనుండనియమించెను. మిగిలినట్రోజనులు లేచి తమయాయుధంబులధరించి కయ్యంబున డీకొనఁజూచిరి; గాని వెంటనే వారు మృత్యువు వాతఁబడిరి. ఇంతలో నోడలదిగి సైన్యముకూడవచ్చెను. ఊరంతయు నాశనమయ్యెను. పిమ్మట వారూరు తగులఁబెట్టిరి.

కలకలలాడుచు సంపదలతోఁ దులఁదూగుచుండుట్రోయి నేఁడు బయలై బోడిగోడలతో నందవికారమై చూపట్టె.

Scape & Co., Printers, Cocanada.

END OF
TITLE